



# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 292 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 3 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





# ఈడీ విచారణపై హడల్..!

ప్రస్తుత, మాజీ సీఎంలపై కొరడా

ఢిల్లీ సీఎంకు నాలుగుసార్లు నోటీసులు

మనీల్యాండరింగ్ కేసులో ఝార్ఖండ్ సీఎం అరెస్టు



2 లో..

## ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడవ్వాలి : మంత్రి కొండా సురేఖ

చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం

వేడుకలో మంత్రి సురేఖ

పర్యావరణ పరిరక్షణ విధానాలపై సూచనలు



2

## కేసీఆర్ మీద కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విచారణ చేస్తాం

అని.. డూప్ ఫైటింగ్ చేస్తున్నారు

విచారణ పై కిషన్ రెడ్డి సందేహం వ్యక్తం



2

## జివో 55ని రద్దుకు జయశంకర్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ధర్నా

భూములు లేకపోతే పరిశోధనలు ఎలా

చేస్తామని ప్రశ్నించిన విద్యార్థులు



2

# కాంగ్రెస్ గ్యారంటీలన్నింటిలోనూ మహిళలకే పెద్దపీట

స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళికలు

నెల నెలా ఉపాధి ఉండేలా కొత్త మార్గాల అన్వేషణకు అధికారులకు సూచనలు



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలపై ఫోకస్ పెట్టారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ గ్యారంటీలన్నింటిలోనూ మహిళలకే పెద్దపీట వేయాలని నిర్ణయించారు. గ్యారంటీల అమలులో స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేసిన సర్కార్ ఎన్నికల ముందే మరో రెండు పథకాలు అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. స్వయం సహాయక సంఘాలపై స్పెషల్ ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు పునరుజ్జీవం పోయాలని నిర్ణయించారు. విద్యార్థులు, పోలీసులకు ఇచ్చే యూనిఫాంలను కుట్టించే పని వారికి అప్పగించాలని మండలాలు, జిల్లా కేంద్రాల్లో మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు

మిగతా 2 లో




# అభయ హస్తం కింద అర్హులను గుర్తించే పనిలో అధికారులు

డోర్ టు డోర్ సర్వేకు ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం

త్వరలోనే ఇంటికి వివరాలను సేకరణ కార్యక్రమం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ప్రజాపాలన ద్వారా అభయ హస్తం కింద కాంగ్రెస్ గ్యారెంటీలకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు పతకాల లబ్ధికి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి స్కీమ్ ఇప్పటికే అమల్లోకి వచ్చింది. ప్రజల వైద్య చికిత్సలకు సాయం చేసే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు

మిగతా 2 లో

## మరో వివాదంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



2లో..

67 మంది దళితుల నుంచి లక్ష రూ. తీసుకున్నాడని ఆరోపణలు

ముత్తిరెడ్డి ఫాం హౌస్ ను ముట్టడించిన బాధితులు

డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసిన బాధితులు



# సీఎం రేవంత్‌రెడ్డి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

ఘనంగా స్వాగతం పలికిన మెస్రా వంశీయులు

.. వివరాలు 2లో

## హైకోర్టులో విచారణకు వచ్చిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు పిల్

విచారణ జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ కౌంటర్ దాఖలు




హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టులో మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై దాఖలైన పిల్ శుక్రవారం విచారణకు వచ్చింది. సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు నిరంజన్ హైకోర్టులో పిల్ వేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై వివరాలు

మిగతా 2 లో

# ఈడీ విచారణపై హడల్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): మనీల్యాండరింగ్ కేసులో ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం అరెస్ట్ చేసింది. దీంతో ఈడీ చర్యలను ఎదుర్కొన్న మాజీ ముఖ్యమంత్రుల జాబితాలో ఆయన చేరిపోయారు. హేమంత్ సోరెన్ రాజీనామా చేయడంతో ఆయన పార్టీకి చెందిన మంత్రి చంపాయ్ సోరెన్ తదుపరి సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. గత రెండు మూడు రోజులుగా ఝార్ఖండ్ లో జరుగుతున్న హై వోల్టేజ్ డ్రామాను ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు సిట్టింగ్, మాజీ సీఎంలు కూడా ఆసక్తిగా గమనిస్తున్నారు. వీరు కూడా ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు.






**మద్యం విధానం కేసులో కేజ్రీవాల్..**

ఢిల్లీ మద్యం విధానం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఈడీ విచారణ కొనసాగుతోంది. ప్రైవేట్ వ్యాపారులకు లబ్ది చేకూర్చినందుకు వారి నుంచి రూ.100 కోట్ల మేర కమిషన్లు తీసుకున్నారనేది ఈడీ ప్రధాన ఆరోపణ. ఈ కేసులో కేజ్రీవాల్‌కు ఈడీ నాలుగుసార్లు నోటీసులు జారీచేయగా.. ఆయన ఒక్కసారి కూడా విచారణకు హాజరుకాలేదు.

**ఓటుకు నోటు కేసులో తెలంగాణ సీఎం**

ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు. 2015 ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న రేవంత్.. తమ పార్టీ అభ్యర్థికి ఓటువేసేలా నామినేటెడ్ ఎమ్మెల్యేకు రూ.50 లక్షలు లంచం ఇవ్వజూపారనేది ప్రధాన ఆరోపణ.

**95 ఎస్ఎన్‌సీ లావలిన్ కేసులో కేరళ సీఎం**

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా 95 ఎస్ఎన్‌సీ లావలిన్ కేసులో ఈడీ విచారణను ఎదుర్కొన్నారు. అప్పటి కేరళ విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న విజయన్.. ఇడుక్కి జలవిద్యుత్ ప్రాజెక్ట్ పునఃనిర్మాణ పనుల కాంట్రాక్ట్‌ను కెనడాకు చెందిన ఎస్ఎన్‌సీ లావలిన్‌కు అక్రమంగా అప్పగించి, ప్రయోజనం పొందినట్టు ఆరోపణలు ఉన్నాయి.

# అభయ హస్తం కింద అర్హులను గుర్తించే పనిలో అధికారులు

**మొదటి పేజీ తరువాయి**



కూడా పెంచేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా త్వరలోనే అమల్లోకి తేబోతున్నారు. అయితే ఈ పథకాలకు ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై క్లారిటీకి వచ్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ చివరి వారం నుంచి జనవరి మొదటివారం వరకు అభయహస్తం అప్లికేషన్లను స్వీకరించింది. తెలంగాణవ్యాప్తంగా కోటి మందికిపైగా అభయహస్తం అప్లికేషన్లు ఇచ్చారు. అభయ హస్తం ఫామ్‌లు నింపి అప్లై చేసిన వారిలో అర్హులను గుర్తించే పనిలో ఇప్పుడు అధికారులు ఉన్నారు. ఇందులో భాగంగా డోర్ టు డోర్ సర్వేకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ సిబ్బంది త్వరలోనే దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తారు. ఇలా ఇంటికి వచ్చే అధికారులు దరఖాస్తుదారుల నుంచి వివరాలన్నీ సేకరిస్తారు. దరఖాస్తుదారులు ఇచ్చిన పత్రాలను పరిశీలిస్తారు. కొన్ని ఐడీలు, ప్రూఫ్‌లు కూడా చూపించమని కోరుతారు. అందువల్ల అప్లై చేసుకున్నవారు. తమ దగ్గరున్న ఐడీలూ, ప్రూఫ్‌లూ సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ తర్వాతే లబ్ధిదారుల ఎంపిక కంప్లీట్ అవుతుంది. ప్రభుత్వ సిబ్బంది ఎప్పటి నుంచి ఇళ్లకు వస్తారో ఇంకా అధికారిక తేదీ ప్రకటించలేదు. ఐతే.. వారు వచ్చినప్పుడు మాత్రం పరిశీలన చాలా వేగంగా చేస్తారు. అన్నీ త్వరగా పరిశీలిస్తారు. ఎక్కువ టైమ్ ఇవ్వరు. అందువల్ల వారు వచ్చాక, అన్ని పత్రాలూ రెడీ చేసుకునే కంటే ముందుగానే అన్నీ సిద్ధంగా ఉంచుకుంటే త్వరగా పనైపోతుంది. అనంతరం దరఖాస్తుదారులు తమ అప్లికేషన్ స్టేటస్‌ను %ట్ట్రజాం://జూతీఘుయిఖజూఖ్రీఖఅఖ్.వశ్రీఖఅస్త్రుఖఖు.ప్రశీజ.ఱఅ%/ సైట్‌లో చూసుకోవచ్చు.

# మరో వివాదంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



జనగామ, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి. తాజాగా మరో వివాదంలోకి ఎంట్రీ ఇచ్చారు. దళితబంధు ఇప్పిస్తానని 67 మంది దళితుల నుంచి ముత్తిరెడ్డి లక్ష రూపాయలు తీసుకున్నాడని ఆరోపిస్తూ నర్మెట్ట మండలంలోని ముత్తిరెడ్డి ఫాంహౌస్ ను బాధితులు ముట్టడించారు. జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దళితబంధు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ ఆ నియోజకవర్గానికి చెందిన 67మంది బాధితులు ఆరోపించారు. దళితబంధు రానందున తన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు నర్మెట్ట మండలంలోని ముత్తిరెడ్డి ఫాం హౌస్ ను బాధితులు ముట్టడించారు. ఒకరిద్దరికే దళితబంధు మంజూరైందని, ఆ డబ్బులు రావాలంటే లక్ష రూపాయిలు తమకు ఇవ్వాలని అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి డిమాండ్ చేశారని బాధితులు తెలిపారు. దీంతో తాము నర్మెట్ట మండలంలోని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫాంహౌస్ ను ముట్టడించారు. బాధితులను పోలీసులు అడ్డుకున్నారు. లిఖిత పూర్వకరంగా ఫిర్యాదుచేస్తే న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళనను విరమించారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారడంతో తనకు దళితబంధు ఇప్పిస్తారా అని అడిగితే ప్రభుత్వం మారిందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పుడే తీసుకోవాలని ముత్తిరెడ్డి బదులిచ్చారని తెలిపారు. ఇక దళితబంధు రాదని గ్రహించి తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరామని బాధితులు తెలిపారు.




# ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడవ్వాలి :మంత్రి కొండా సురేఖ

రంగారెడ్డి, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం వేడుకలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు, చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాలపై మంత్రి సురేఖ మాట్లాడారు. పూర్వకాలంలో కాలుష్యం ఉండేది కాదన్నారు. జనాభా పెరుగుతున్నది కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుంటంతో కాలుష్యం పెరుగుతున్నదన్నది పేర్కొన్నారు. ప్లాస్టిక్ మానవాళి పట్ల శాపంగా మారిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు పర్యావరణ పరిరక్షణ దిశగా విద్యార్థులను ప్రోత్సాహించాలని సూచించారు. చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# కేసీఆర్ మీద కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ మీద ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల టైంలో రేవంత్ రెడ్డి గ్రామ గ్రామాన తిరుగుతూ బీఆర్ఎస్ ఎమ్యేల్యేల మీద ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విచారణ చేస్తాం అని చెప్పారు. ఇప్పుడు దూప్ ఫైటింగ్ చేస్తున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ జరిగిన భూలావాదేవీలపై విచారణ జరిపించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ విచారణ చేస్తుందని తాను అనుకోవడం లేదని సందేహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఎక్కడికి వెళ్లినా.. మోదీ మోదీ అని అంటున్నారని.. అత్యధిక స్థానాలు తెలంగాణ నుంచే గెలుస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం గ్రామ స్థాయి నుంచి యువత , రైతులు, రైతు కూలీలు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బీఆర్ ఎస్ తో పని లేదు.. రాబోయే రోజుల్లో బీఆర్ ఎస్ కు ఓటు వేయాల్సిన అవసరం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.

# జివో 55ని రద్దుకు జయశంకర్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ధర్నా



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): జివో 55ని వెంటనే రద్దు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయంలో విద్యార్థులు ధర్నాకు దిగారు. రిసెర్చ్ చేయడానికి భూములు లేకపోతే తాము ఎలా పరిశోధనలు చేస్తామని ప్రశ్నించారు. జీవోని రద్దు చేసే వరకు పరీక్షలు రాసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆందోళన కొనసాగుతుంది. ఫిబ్రవరి 2న పరీక్ష రాస్తున్న రెండోవ సంవత్సరం విద్యార్థులను ఆందోళన కారులు అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులు, విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వ్యవసాయ విశ్వవిద్యాలయంకు విద్యార్థులు తాళాం వేశారు. దీంతో అక్కడ పరిస్థితి ఉధృతంగా మారింది. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌గ్యారంటీలన్నింటిలోనూ మహిళలకే పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి**

వడ్డీ లేని రుణాలను గత పాలకులు నిలిపివేశారని, ఇకపై అలా జరగకుండా చూడాలని ఇప్పటికే ఆదేశించారు సీఎం. వడ్డీలేని రుణాలకు కేంద్ర పథకాలతో లింక్ చేయాలని, స్త్రీ శక్తికి బీఆర్కే భవన్‌లో ఆఫీసు స్పేస్ ఇవ్వాలన్నారు రేవంత్. నెల నెలా ఉపాధి ఉండేలా కొత్త మార్గాల అన్వేషణ మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యే కార్యక్రమాలు చేపట్టాలన్నారు సీఎం రేవంత్.

# హైకోర్టులో విచారణకు వచ్చిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు పిల్



**మొదటి పేజీ తరువాయి**

సమర్పించాల్సిందిగా గతంలోనే తెలంగాణ సర్కార్‌ను హైకోర్టు ఆదేశించింది. కొంత సమయం కావాలని హైకోర్టును అడిషనల్ అడ్వకేట్ జనరల్ కోరగా 2 వారాల పాటు ప్రధాన న్యాయమూర్తి బెంచ్ సమయం ఇచ్చింది. ఇదే సమయంలో మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై విచారణ జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు




ఆదిలాబాద్, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాగోబాను దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాగోబా దర్శనానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మెస్రా వంశీయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్బార్ లో పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు. నాగోబా జాతర నిర్వహణకు ఇప్పటికే నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. రూ. 6 కోట్లతో నాగోబా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం రూ. 5 కోట్లతో నిర్మించిన ఆలయ గోపురానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఏడాది నాగోబా జాతర ఫిబ్రవరి 9న ప్రారంభం అవుతుంది. పుష్యమాస పౌర్ణమి నుంచి జాతర సందడి మొదలయింది. ప్రతి యేటా పుష్యమాస అమావాస్య అర్ధరాత్రి నాగదేవతకు పవిత్ర గోదావరి నదీ జలాభిషేకతంతో జాతర ప్రారంభం అవుతుంది. మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి కలమడుగు వరకు పాదయాత్రగా వెళ్లి గోదావరి నీళ్లు తీసుకొచ్చి నాగదేవతకు అభిషేకం చేస్తారు. ఐదు రోజులు వైభవంగా జరిగే ఈ జాతరలో మూడో రోజు నిర్వహించే దర్బార్ చాలా ప్రత్యేకమైనది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# గమ్యంలేని మోడీ హామీల నావ

ప్రధాని నరేంద్ర మోడీ గత పదేళ్ళలో 142 పథకాలను ప్రకటించారు. మోడీపై ఆరాధనను పెంచడానికి ఏదో ఒక పథకాన్ని ప్రకటిస్తూనే ఉన్నారు. ఈ కార్యక్రమాలకు లెక్కే లేదు. 'వికసిత్ భారత్', 'సంకల్ప్ యాత్ర' పేరుతో దేశంలోని రెండున్నర లక్షల పంచాయతీలను చుట్టి రావడానికి అత్యాధునికమైన 1500 వాహనాలను సిద్ధం చేశారు. ఈ వాహనాల్లో మోడీని కీర్తిస్తూ పాటలు, ఉపన్యాసాలు. భూమిపైన ఏం జరుగుతోందో శాటలైట్ ద్వారా పర్యవేక్షించడానికి జిపిఎస్ లు, డ్రోన్‌లతో సీనియర్ అధికారుల పర్యవేక్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి 'మోడీ హామీల వాహనం' అన్న పేరు పెట్టారు. ఇందులో మోడీపైన మొత్తం వ్యక్తిగత ప్రచారమే. వాహనం పైన 'భారత ప్రభుత్వం' అని కాకుండా, 'మోడీ ప్రభుత్వం' అని ఎందుకు రాశారని చాలా చోట్ల ప్రజలు ప్రశ్నించారు. అహ్మదాబాద్, నాసిక్, సతారా, జల్‌నా, పర్‌బని, అకోల, హింగోలి, నాందేడ్, రత్నగిరి, బుల్‌ధన్ వంటి ప్రాంతాల్లో ప్రజలు నిరసన తెలిపారు. మోడీ వాహనం పైన బిజెపి చిహ్నం 'కమలం' ఉండడాన్ని వారు ప్రశ్నించారు. దీనికి సాక్ష్యంగా ప్రజలు కొన్ని వీడియోలను ప్రదర్శించారు. మోడీ ప్రచారానికి ప్రభుత్వ నిధులు వాడడం పైన ఢిల్లీలోని ఏడుచోట్ల అభ్యంతరం తెలిపారు. 1.'ప్రజలు మోడీ హామీలను నమ్ముతున్నారు. ఎందుకంటే మిగతా పార్టీలు తప్పుడు హామీలు ఇస్తున్నాయి కనుక' అని మోడీ అన్నారు. 2. 'నా పట్టుదలకు, నా అంకిత భావానికి, నేను కష్టపడి పని చేయడానికి ప్రతిరూపాలే నా హామీలు' అని మోడీ తనను తాను కీర్తించుకున్నారు. 3.'ఎక్కడైతే నమ్మకాలు సడలిపోతాయో, అక్కడే మోడీ హామీలు మొదలవుతాయి' అని మోడీ మరొకమాట. 4. 'మోడీ హామీలు అంటే, మోడీ మాత్రమే నెరవేర్చగలుగుతారు అని ప్రజలు విశ్వసిస్తున్నారు' అని మోడీ తనను తాను కీర్తించుకున్నారు. 5. 'మోడీ హామీలు ఘనంగా విజయవంతమయ్యాయి' అని వారణాసిలో మోడీ ప్రకటించుకున్నారు. 6. త్రిశూర్‌లో జరిగిన ప్రదర్శనలో మోడీ మాట్లాడిన 19 నిమిషాల్లో తన హామీలను మోడీ 18 సార్లు పునఃస్మరణ చేశారు. గత పదేళ్ళగా ఆయన ఎన్ని పథకాలు ప్రకటించారో ఎవరికీ తెలియదు. ఈ రచయిత 142 పతకాలని లెక్కకట్టారు. అధికారిక లెక్కల ప్రకారం 201516 మధ్య 40 పథకాలను ప్రకటించారు. ప్రధాన మంత్రి పేరుతో ప్రధాన మంత్రి కిసాన్, ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన లాగా కనీసం 20 పథకాలను ప్రకటించారు. మోడీకి అత్యంత ఇష్టమైన 'అమృత్' అన్న పేరుతో 'అమృత్ కాల్', 'అమృత్ భారత్ రైళ్ళు' అనే పథకాలున్నాయి. మోడీ పథకాలను అంచనా వేయడానికి అధికారికి లెక్కలు లేవు. తమపై అంచనాలను పెంచుకోవడానికి ప్రధాని, వారి మంత్రివర్గ సహచరులు చెప్పేవన్నీ నిరాధారాలే. ప్రధాన స్రవంతిలోని పత్రికారంగమంతా 2017 18 నుంచి విమర్శనాత్మకమైన వార్తలను, కథనాలను రాయడం నిలిపివేసింది. మోడీ 'హామీల' అమలు, వాటి మంచి చెడులు ఎక్కడా పరిశీలించలేదు. మోడీకి ఇష్టమైన గంగానదిని శుద్ధి చేసే పథకం పేరును 2014లో 'నమామి గంగ'గా మార్చారు. ఇరవై వేల కోట్ల రూపాయల ఈ పథకంలో 2021 నివేదిక ప్రకారం కేవలం 20% మాత్రమే పూడిక తీసే పని జరిగింది. గంగా నదిని శుభ్రంచేసే జాతీయమిషన్ అంచనా ప్రకారం 2026 నాటికి గానీ 7వేల లీటర్ల మురుగును తొలగించలేరు. పదేళ్ళ అధికారంలో ఉన్నప్పటికీ ప్రధాని మానస పుత్రికైన ఈ పథకం అదృష్టం ఇలా ఉంది. వంద స్మార్ట్ సిటీలను రూపొందిస్తామని 2015 జూన్‌లో మోడీ ప్రకటించారు. నాలుగు లక్షల కోట్లరూపాయల పైనే ఉన్న ఈ కాంట్రాక్టును అమెరికా, ఫ్రాన్స్, చైనా వంటి 14దేశాలు దక్కించుకున్నాయి. ఫ్రాన్స్‌కు చెందిన టేలెస్, అమెరికాకు చెందిన ఐబిఎం, సిస్కో సిస్టవ్‌సు సంప్రదింపులు మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు 18 మిలియన్ డాలర్ల డిజిటల్ ప్రాజెక్ట్. ఈ కంపెనీలకు భూమి, కూలీలు చవకగా లభించాయి. ఈ ప్రాజెక్టుకు రుణాలివ్వడానికి ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సిద్ధమయ్యాయి. పిడబ్ల్యుసి, మెక్ కిన్‌సే, లీ అసోసియేట్స్, బోస్చ్ వంటి న్యాయనిర్ణేతల కూటమి సంప్రదింపుల సంస్థలుగా వ్యవహరిస్తున్నట్టు పత్రికలు రాశాయి. తరువాత దీనిపైన అంతా మౌనం వహించారు. కలల నగర ప్రాజెక్టు కాస్తా ప్రస్తుతమున్న నగరాల్లోనే పరిమిత ప్రాంతాల అభివృద్ధిగా రూపాంతరం చెందింది. ప్రతి భారతీయుడి అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. దీనిపైన బిజెపి నాయకులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారు. చత్తీస్‌గఢ్‌లోని కంకర్ ఎన్నికల ర్యాలీలో రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ హామీని తిరస్కరించారు. ఈ ఎన్నికల్లో గెలవలేమనే భయంతో మోడీ ఈ హామీ ఇచ్చినట్టు మరో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. 'ఇప్పుడు మనం నవ్వుకుని వెళ్ళిపోవాల్సిందే' అని గడ్కరీ అనడం గమనార్హం. ప్రతి భారతీయుడి అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని మోడీ, అమిత్ షా ఇచ్చిన హామీ కేవలం హామీ గానే మిగిలిపోయింది. ప్రజలు దీన్ని నిజమైన హామీగా నమ్మి బ్యాంకుల కెళ్ళి అకౌంట్లు తెరిచారు. మోడీ హామీలిచ్చి మరిచిపోయిన విఫలమైన పథకాలు ఎలా వెంటాడుతున్నాయో చూడండి.

1.ముంబయి అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును 2014లో ఆర్భాటంగా ప్రకటించారు. దానికి 2017 సెప్టెంబర్ 14వ తేదీన భూమి పూజ చేసి, 2022 ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రకటించారు. తాజా నివేదిక ప్రకారం వాపి సబర్మతి సెక్షన్‌ను 2027లోగా పూర్తి చేయాలని పెట్టుకున్నారు. అలా చూసినా ఇది 13 సంవత్సరాల ఆలస్యం. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టు వ్యయం 108 లక్షల కోట్ల నుంచి రెండు లక్షల కోట్ల రూపాయలకుబీ అంటే రెట్టింపైంది. 2. రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తానని మోడీ 2017లో మరొక హామీ ఇచ్చారు. ఆరేళ్ళ తరువాత దీని గురించి మాట్లాడే వాళ్ళే లేరు. 3. 'బిజెపి అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలిస్తాను' అని మోడీ ఎన్నికల ర్యాలీలో హామీ ఇచ్చారు. ఇదే సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ మోడీ తీవ్రవాదాన్ని తుడిచి పెట్టేశారన్నారు. తొమ్మిదేళ్ళు అధికారంలో ఉన్న తరువాత గమనిస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. రోజూ తీవ్రవాద వార్తలు వస్తూనే ఉన్నాయి. 4. మోడీ ఎర్రకోట పైనుంచి 2018లో మాట్లాడుతూ '2022 చివరి నాటికి ఒక భారతీయుణ్ణి అంతరిక్షంలోకి పంపుతాం' అని ఘనంగా ప్రకటించారు. మోడీ మాటను పత్రికలు పతాక శీర్షికన పెట్టి మురిసిపోయాయి.

# ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ మురహరి బుద్దారం

- ప్రత్యక్ష ప్రజా సేవకి అవకాశం జీవ కల్పించిన ఐఎన్టియుసి జాతీయ టీం కు ధన్యవాదములు
- జాతీయ స్థాయిలో ఎందరో జర్నలిస్ట్ కార్మిక సమస్యలపై ఉద్యమం
- తెలంగాణ రాష్ట్ర మాజీ డీజీపీ, చీఫ్ సెక్రటరీలను ముప్పు తిప్పలు పెట్టిన సాహసం
- జాతీయ ఎస్సీ, ఎస్టి, బిసి కమీషన్ లలో వందల సంఖ్య లో కేసులు వేసిన ధీరత్వం
- జర్నలిస్ట్ కార్మికులపై పెట్టిన తప్పుడు కేసులపై పోలీస్ వారిని సైతం జాతీయ కమీషన్ల చుట్టూ తిప్పిన చరిత్ర గల దైర్యశాలి
- ముఖ్య అతిదిగా ఐ ఎన్ టి యు సి జాతీయ సీనియర్ ప్రధాన కార్యదర్శి
- హౌసిల ప్రసాద్ నారాయణ శర్మ - ప్రత్యేక అతిది గా ఏకే చౌదరి హాజరు



పెబ్బేరు, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వ మంత్రుల కబ్జాలపై, అక్రమాలపై తన కలంతో ఎక్కుపెట్టి కథనలను లికించిన పోరాటం డాక్టర్ మురహరి బుద్దారం ఈ పేరు సంచలనాలకు కేరాఫ్ అడ్రెస్స్ ఎంతోమంది జిల్లా కలెక్టర్ లకు, యస్పి లకు నోటెడ్ ఎందుకంటే గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజాకార్ల పాలనను తిరగజూపుతూ, ప్రశ్నించిన ప్రతి గొంతుకను నొక్కి వేసే ప్రయత్నం చేస్తూ, ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేస్తూ రాక్షస పాలనను చూపుతూ దొరలగడీలలో పాలన చేస్తూ నాటి స్వాతంత్ర సమయంలో ఉన్నటువంటి గడ్డు పరిస్థితులను నేటి ప్రాచీన పరిస్థితిలో సైతం ఆచరించేలా వ్యవహరిస్తూ గ్రామాలనుండి పట్టణాల వరకు చివరికి గవర్నర్ ను సైతం కించపరుస్తూ సాగించిన దొరల పాలనపై తనదైన కలంతో ఎక్కు పెట్టి ఎక్కడికి కక్కడ అడ్డు కట్టలు వేస్తూ జాతీయ ఎస్సి, ఎస్టీ, బిసి కమీషన్ లలో కేసులు వేసి అనేక మంది ప్రజలకు, జర్నలిస్ట్ లకు ఉపశమనం కల్పించి బాధితులకు దైర్యం నూరిపోసిన దైర్యశాలిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిచితులు. జర్నలిస్ట్ లపై ఉక్కు పాదం మోపిన గత ప్రభుత్వ డీజీపీ, చీఫ్ సెక్రటరీ లు హై కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకునేదాకా వదలని వైనం. గత ప్రభుత్వ పాలనలో అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలపై కొందరు జర్నలిస్ట్ లు (మందడి చిరంజీవి, తీన్మార్ మల్లన్న, తొలివెలుగు రఘు, రవి కుమార్, మొదలగు వారిపై )తమ గలానికి, కలానికి పదును పెట్టారని తప్పుడు కేసులు బనాయించి వారిని జైలు పాలు చేసిన విధానంపై డాక్టర్ మురహరి బుద్దారం జాతీయ బిసి,ఎస్సి, ఎస్టీ కమీషన్‌లలో కేసులు వేయగా అప్పటి డీజీపీ మహేందర్ రెడ్డి మరియు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ లు పర్సనల్ అప్పియర్ అయ్యి కమీషన్ ముందు సమాధానం చెప్పాలని జారీచేయించేదాకా పోరాటం చేయగా చెప్పలేక తెలంగాణ రాష్ట్ర హై కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకునే పరిస్థితి కల్పించిన దైర్యశాలి గా చరిత్ర కెక్కిన మన డాక్టర్ మురహరి బుద్దారం నేడు తెలంగాణ రాష్ట్ర ఐ యన్ టి యు సి అధ్యక్షులు గా నియామకం అవ్వటం తెలంగాణ రాష్ట్ర కార్మిక కుటుంబానికి ఎంతో శ్రేయస్కారం అనవచ్చు. తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల కార్మికుల కోసం కృషి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో 75% ప్రజలు వివిధ రంగాలలో కార్మికులుగా ఉపాధి పొందుతున్నారు. కొందరు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిఇక్కడ ఉపాధి పొందుతున్నారు. మరికొందరు తప్పని పరిస్థితిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ దయనీయ స్థితిలో మగ్గుతున్నారు. అదే కాకుండా నిర్మాణ రంగంలో, వివిధ కంపెనీలలో, అత్యంత ప్రమాదకర రంగాలలో సైతం విధులు నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నారు. ఇటువంటి అనేక రకాలైనటువంటి రంగాల కార్మికుల కోసం నా వంతుగా కృషి చేస్తూ కార్మికులకు సహకారం అందిస్తానని అన్నారు.

# భర్త ప్రాణం తీసిన భార్య వివాహేతర సంబంధం

జవహర్ నగర్, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): భార్య అక్రమ సంబంధం భర్త యొక్క ప్రాణాన్ని బలి తీసుకుంది. ఒక మహిళ భర్తను అతి కిరాతకంగా హతమార్చిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కౌకూరు అటవీ ప్రాంతంలో కాలిన మృతదేహం కనిపించిందంటూ సత్యనారాయణ అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు రంగంలో దిగిన పోలీసులు 10 బృందాలుగా ఏర్పడి ఎలాంటి ఆధారాలు లేకున్నా టెక్నాలజీని ఉపయోగించి హత్య కేసును చేదించారు. జవహర్ నగర్ లోని ముత్తుస్వామి కాలనీలో నివసిస్తున్న సందరిస్వామి (35) గా గుర్తించారు, మృతుడి భార్య కావ్య(32) ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. ఇదే కాలనీలో మృతుడి నివాసం ఇంటి ముందే నివసిస్తున్న ప్రణయ్(26) గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. విషయం భర్త స్వామికి తెలియడంతో భార్యను నిలదీశాడు. దీంతో భార్యకు భర్తని అడ్డు తొలగించాలని ఆలోచన వచ్చింది వెంటనే ప్రణయ్ తో స్వామిని చంపేయాలని మన మధ్య అడ్డు తొలగించాలని ప్రణయ్ కి చెప్పింది అదును కోసం చూస్తున్న వీళ్ళిద్దరూ జనవరి 26న టూర్ కి వెళ్దామని చెప్పి రోజువారి కూలీ డ్రైవర్ కంటే ఎక్కువ ఇస్తానని చెప్పి స్వామిని ఒప్పించి నిజామాబాద్ తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ప్రణయ్ స్నేహితుడైన పసులేటి రోహిత్ (23) ను కలుసుకొని ఓ వెంచర్లో పథకం ప్రకారం మద్యం ఫుల్ గా సేవించి మృతుడు స్వామి కారులో ముందు సీట్లో పడుకున్నాడు, ఇదే అదునుగా భావించిన ప్రణయ్, రోహిత్ కత్తితో మొహంపై, కడుపులో పొడిచి చంపేశారు, చనిపోయాడు అని నిర్ధారించుకున్న తర్వాత ఆ స్వామి శవాన్ని డిక్కీలో వేసుకొని తిరుగు ప్రయాణమయ్యారు. మృతదేహాన్ని ఎక్కడ కాల్చడానికి వీలుపడక యాదగిరిగుట్టలో ఒక టర్పాల్ షీట్, పెట్రోల్, అగ్గిపెట్టె తీసుకొని జవహర్ నగర్ లోని కౌకూర్ అటవీ ప్రాంతంలోకి చేరుకున్నారు. ఈ క్రమంలో మరో స్నేహితుడైన నగేష్(25) సహాయం తీసుకొని పెట్రోల్ పోసి కాల్చి పరారయ్యారు. ఈనెల 28న గుర్తుతెలియని కాలిన మగ వ్యక్తి మృతదేహంగ కేసు నమోదు చేసుకున్న పోలీసులువిచారణ చేపట్టారు, కర్నాల ప్రణయ్, పసుపులేటి రోహిత్, మబ్బు నగేష్ నిందితులను పట్టుకొని పోలీసులు శుక్రవారం రిమాండ్ కు తరలించారు. కేసును చేదించిన జవహర్ నగర్ పోలీసులకు సిపి సుధీర్ బాబు అభినందనలు తెలిపారు. ఈ కేసులో పద్మజ ఐపీఎస్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ మల్కాజ్గిరి జోన్, గిరిధర్ ఐపీఎస్, డిసిపి ఎస్ఓటి మల్కాజ్గిరి, రవీందర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కుషాయిగూడ, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం, డిఐ శ్రీనివాస్, ఎస్ఓడి మల్కాజిగిరి జోన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.



మృతుడు



# బార్లను తలపిస్తున్న సిట్టింగ్ రూములు

- విచ్చలవిడిగా బెల్ట్ షాపులు... సిట్టింగులు
- పక్కనే నివాస గృహాలున్నా యథేచ్ఛగా నిర్వహణ
- మామూళ్ల మత్తులో పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): మండలంలో రిటెయిల్ మద్యం షాపుల్లో ఏర్పాటు చేసిన పర్మిట్ రూములు బార్లను తలపిస్తున్నాయి. నిబంధనలను గాలికి వదిలేసి పెద్దపెద్ద రేకుల షెడ్లు వేసి బెంచీలు, బల్లాలు వేసి యథేచ్ఛగా సిట్టింగులను నడిపిస్తున్నారు. ఆయా వైన్ షాపుల పక్కన, వెనుకాల నివాస గృహాలు ఉన్నా పర్మిట్ రూములను నడిపిస్తున్నారు. నిర్ణీత కొలతల ప్రకారం ఒక చిన్న గదిలో మాత్రమే పర్మిట్ రూములను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి బెంచీలు గానీ, బల్లలు గానీ వేయకుండా నిర్వహించాలి. కేవలం గ్లాసులు, మందు సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కలు వేయాలి. కానీ ఒక్కో వైన్ షాపు యజమాని పెద్దపెద్ద షెడ్లను ఏర్పాటు చేసి సిట్టింగులను నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖాధికారులకు నెలనెలా మామూళ్లు ముట్టజెబుతూ బార్లను తలపించేలా పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారనే ఆరోపణ ఉన్నాయి. సాయంత్రం అయ్యిందంటే చాలా వైన్ షాపుల పర్మిట్ రూములు బార్‌లను తలపిస్తున్నాయి. రాజాపేట మండల వ్యాప్తంగా నాలుగు వైన్ షాపులు ఉండగా, మూడు మాసాల క్రితం వాటికి టెండర్లు నిర్వహించి దక్కించుకున్న వారికి అప్పగించారు. ప్రతి వైన్ షాపునకు ఒక పర్మిట్ రూం తప్పనిసరి. ఇందుకోసం ఏడాదికి రెండు లక్షల రూపాయలు చెల్లిస్తున్నారు మండలంలోని రాజపేట లో రెండు బొందుగుల పొట్టిమర్రి ఉన్న వైన్‌షాపుల్లో పర్మిట్ రూములను బార్లలాగా నిర్వహిస్తున్నారు. మద్యం ప్రియులకు కావాల్సిన తినుబండారాలు, వాటర్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, గ్లాసులు ఏర్పాటు చేసి సిట్టింగులను నిర్వహిస్తున్నారు. ఈ సిట్టింగుల వల్ల మద్యం ప్రియులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని వైన్ షాపుల పక్కన, వెనుకాల నిర్వహించే పర్మిట్ రూములకు ఆనుకునే నివాస గృహాలు ఉన్నాయి. ఈ పర్మిట్ రూముల్లో సిట్టింగులను నిర్వహించడం తో ఆయా గృహాల్లో నివసించే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.




### - ఆదాయమే లక్ష్యంగా..

ఆదాయమే లక్ష్యంగా వైన్ షాపులకు టార్గెట్లు విధిస్తున్న ఎక్సైజ్ శాఖాధికారులు నిబంధనలను పాటిస్తున్నారా, లేదా అనే విషయమై తనిఖీలు చేయడం లేదు. వైన్ షాపుల యజమానులు నెలనెలా ఇచ్చే మామూళ్లు తీసుకుని అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్ల వైన్ షాపుల యజమానులు సమయ పాలన పాటించడం లేదు. ఇష్టారాజ్యంగా వైన్ షాపులను నడిపిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ శాఖాధికారులు స్పందించి వైన్ షాపుల్లో పర్మిట్ రూములను తనిఖీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నివాస గృహాల పక్కన నిర్వహిస్తున్న పర్మిట్ రూములను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు

### - కిరాణా కొట్టులా...బెల్ట్ షాపులా....?

రాజపేట మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలు ఉన్నాయి ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో గల్లి గల్లి కి కిరాణా కొట్టుల బెల్ట్ షాపులు కొనసాగడం విశేషం ఒక మద్యం క్వాటర్ సీసా పై అదనంగా 10 నుంచి 20 రూపాయలు అదనంగా దండుకొని బెల్ట్ షాపు యజమానాలు సొమ్ము చేసుకుంటున్నారు విచ్చలవిడిగా మద్యం విక్రయాలతో యువత మద్యానికి బానిసై పెడదారి పడుతున్నారు గ్రామాల్లో బెల్టు షాపుల్లో అడ్డగోలు మద్యం విక్రయాల అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పెద్దపులి కలకలం....



**- రామన్నపేట పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం**
**- చిట్యాల - రామన్నపేట మధ్య రైల్వే ట్రాక్ 48వ మైలు రాయి దగ్గర దాటినట్టు గుర్తింపు**
**- గార్డు చూసి అధికారులకి అందజేసిన సమాచారం**
**- పోలీసులు, అటవీ శాఖ అధికారుల గాలింపు చర్యలు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండల కేంద్ర పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తూ కలకరం రేపుతోంది. వివరాల్లోకి వెళ్ళితే రామన్నపేట - చిట్యాల మధ్య రైల్వే ట్రాక్ 48వ మైలు రాయి వద్ద దాటి కొమ్మాయిగూడెం గ్రామ శివారు వైపు వెళ్లినట్టు రైల్వే గార్డు చూసి అధికారులకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, స్టేషన్ సిబ్బంది, జిల్లా అటవీ శాఖ అధికారుల, ఘటన స్థలానికి చేరుకుని, గాలింపు చర్యలు చేపట్టారు. ఎంత వెతికినా కనిపించక పోవడంతో చుట్టుపక్కల బావులు, ఇతరేతర పనులు చేసుకునే వారు చీకటి పడకముందు ఇండ్లకి చేరుకుని, గొర్రెల, పశువుల మందను జాగ్రత్త గా భద్రపరచుకొని, గమనిస్తూ జాగ్రత్త గా ఉండాలని అధికారులు సూచించారు.



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యం

# ప్రజల సౌలభ్యం కోసం ఫంక్షన్ హాల్ లు ఉపయోగపడాలి

**- జీ.పీ.ఆర్. పంక్షన్ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): ప్రజల యొక్క, అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హాల్ లు అందుబాటు లో ఉండి ఉపయోగపడాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం రాయగిరి శివారులోని జీపీఆర్ గార్డెన్ (పంక్షన్ హాల్)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పంక్షన్ హాల్ లు సామాన్యులకు అందు బాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్ద శుభకార్యాలు పంక్షన్ హాల్ లోనే జరుపుతున్నారని ఆయన అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.





పంక్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో భువనగిరి ఎంపిపి నరాల నిర్మలవెంకటస్వామి, ఆత్మకూరు ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస లక్ష్మారెడ్డి , చిక్కుల వెంకటేష్, ఎడ్ల శ్రీను, కోట పెద్ద స్వామి, నుచ్చు నాగయ్య, ఆత్మకూరు మాజీ సర్పంచ్ నగేష్, మాజీ ఉపసర్పంచ్ నవ్య జీపీఆర్ పంక్షన్ హాల్ యాజమాన్యం సి.ఎచ్.తిరుమల్ రెడ్డి,సంగారెడ్డి, బోయిని శ్రీనివాస్, ఎన్ఎస్. రెడ్డి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, నరేందర్, గడ్డమీది మల్లేష్, బోయిని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**- ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్**

పాలకవీడు, జనవరి 02 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ హయాంలోని గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. శుక్రవారం పాలకవీడు మండలం, గుడుగుంట్లపాలెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ తో కలసి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు రూ 5 లక్షలు మంజూరి చేయగా నేడు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అర్హులందరికీ వంద రోజుల్లో అమలు చేయడం ఖాయమన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ విజయవంతంగా అమలవుతుందన్నారు. రూ.500/- కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని త్వరితగతిన అమలు చేసేందుకు కసరత్తులు జరుగుతున్నాయన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నీమానాయక్, మండల యూత్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎంపీఓ దయాకర్, మాజీ సర్పంచులు బూశిపల్లి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్, రామాంజ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రాజపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పాలకవర్గం పదవి కాలం ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యులను శాలువా పూలమా లలు, మెమొంటోలతో సత్కరించి అభినందించారు. 5 సంవత్సరాలు చేసిన సేవలను కొనియాడారు. అభివృద్ధిలో ప్రజల సమస్యల పరిష్కారంలో కృషి చేశారని కితాబిచ్చారు. గ్రామ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా గ్రామపంచాయతీ తరపున సత్కారించారు. ప్రత్యేక అధికారి దినకర్, సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్ గుప్తా, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కో ఆప్షన్ సభ్యులు బల్ల దామోదర్, వార్డు సభ్యులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, మాధవి, మంచాల భద్రయ్య, సట్టు తిరుమలేశ, ఊట్కూరి అశోక్ గౌడ్, సందిల భాస్కర్, గౌటే లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, నమిల కేదారి, రేగు సిద్ధులు, కాలే సుమలత, బెడిద వీరేశం, కుమ్మరి లక్ష్మణ్, పుల్లంగారి సిద్దయ్య, చెల్మిడి వెంకటేష్, గాండ్ల నర్సింగరావు, జెన్నే సిద్దులు, కాకళ్ల ఉపేందర్, ఐరేని నవీన్ కుమార్, నంగునూరు రాజు, ఇమ్మడి నర్సింలు, బుడమ సత్యనారాయణ, గంగిశెట్టి రాజు, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని పార్టీల పెద్దలు, యువకులు, మహిళలు, అంగన్ వాడి టీచర్లు, తదితరులున్నారు.

# కోదాడలో సబ్ కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వం జీవో 62 జారీ

**- సబ్ కోర్టు మంజూరు పట్ల న్యాయవాదుల హర్షం వ్యక్తం**
**- సబ్ కోర్టు ఏర్పాటుతో కక్షి దారులకు సత్వర న్యాయం**



కోదాడ ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): కోదాడలో సబ్ కోర్టును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 62 జారీ చేయడం పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ న్యాయమూర్తులు శ్యాంసుందర్, భవ్యాలతో కలిసి బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని.నాగార్జున మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా న్యాయవాదులు చేస్తున్న కృషికి ఫలితంగా రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల కలను సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదాడ నియోజకవర్గం లోని కోదాడ, నడిగూడెం, మునగాల, అనంతగిరి, చిలుకూరు మండలాల పరిధిని సబ్ కోర్టుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, హైకోర్టు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సబ్ కోర్టు ఏర్పాటుతో కక్షిదారులకు సత్వర న్యాయం జరగడంతో పాటు ఖర్చులు,సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవపత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, సెక్రటరీ శరత్ బాబు, జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, ట్రెజరర్ పాషా, న్యాయవాదులు రాధాకృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి,పాలేటి నాగేశ్వరరావు, పగడాల రామచంద్ర రెడ్డి, యశ్వంత్, రంగారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ నేరాలను ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి**
**- సైబర్ నేరాలపై వయోవృద్ధులకు అవగాహన**




కోదాడ ఫిబ్రవరి 2(తీన్మార్ న్యూస్) సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొన్ని విషయాల్లో సైబర్ మోసాలకు గురవుతున్నారని వాటిపై వయోవృద్ధులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో గూగుల్ సంస్థల సహకారంతో నిర్వహించిన సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ బాధ్యులు శ్యామ్ ప్రొజెక్టర్ ద్వారా ప్రజెంటేషన్ చేస్తూ సైబర్ నేరాలను వివరించారు. నేరగాళ్లు ఎవరికి కనిపించకుండా అనేక మోసాలకు పాల్పడుతుంటారని అంతర్జాలం,సెల్ ఫోన్లు వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా భద్రతకు సంబంధించిన బ్రోచర్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కోదాడ అధ్యక్షులు. గడ్డం. నరసయ్య, కార్యదర్శి మల్లెంపల్లి వెంకటేశ్వరరావు,జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కార్యదర్శి హమీద్ ఖాన్,రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతా రామయ్య పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తీ సుబ్బారావు, సుదర్శన్ రెడ్డి,లక్ష్మీ నరసయ్య,వరప్రసాద్,రఘు, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ఎయిర్టెల్ టవర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**శాశ్వత ప్రతిపాదికన మూడు టవర్స్ ప్రారంభం**

ములుగు జిల్లా, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): శుక్రవారం తాడ్వాయి మండలం మేడారంలో శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటుచేసిన మూడు ఎయిర్టెల్ టవర్స్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇండస్ టవర్స్ సీఈవో దిలీప్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన నిరంతరం ఎయిర్టెల్ సేవలు అందించడం కోసం మేడారం, ప్రాజెక్ట్ నగర్, ఏలుబాక ప్రాంతాలలో మూడు టవర్స్ నిర్మించడం జరిగిందని నిరంతరం భక్తులకు ఎయిర్టెల్ తమ సేవలను అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కంపెనీ సీఈవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన మూడు ఎయిర్టెల్ టవర్స్ ప్రారంభించడం జరిగిందని వీటితో పాటు జాతర సమయంలో 12 తాత్కాలిక ఎయిర్టెల్ టవర్స్ ద్వారా భక్తులకు తమ సేవలను అందిస్తామని ఇప్పటికే ఐదు టవర్స్ ద్వారా సేవ అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరిత హోటల్ మరమ్మతు పనులను, ఊరటం నుంచి కాల్వపల్లి బైపాస్ రహదారి, కొంగల మడుగు నుంచి చింతల్ క్రాస్ రహదారి పనులను పరిశీలించారు. పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, స్థానిక ఎమ్మార్వో రవీందర్, ఏరియా మేనేజర్ రమేష్ బాబు, సుగుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడదాం

**–16న గ్రామీణ బందును విజయవంతం చేయాలి**

**– సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**




దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడదామని సీపీఐ(ఎం)వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం నాడు ఆ పార్టీ మండల నాయకులు చీర్ల ప్రసాద్ అద్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జబ్బార్ మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు కల్పించకుండా, కార్మికులకు వివక్ష చూపుతూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలని వెల్లడించారు. ధరలను పెంచి సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలిగించిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగాలు చేస్తూ ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో దాడులకు ప్రేరేపిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బిజేపి పరిపాలన పట్ల దేశ ప్రజలు అసహించుకుంటున్నారని సూచించారు. డిమాండ్ల సాధనకు, దేశ అభివృద్ధి ఔనత్యం కోసం ఈ నెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు విష్ణు, వెంకటేష్, చిరంజీవి, నాగరాజు, వార్డ్ సభ్యులు కోటకొండ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్లో 3 వేల కోట్లు కేటాయించాలి

**– వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్లో 3 వేల కోట్లు కేటాయించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. వృత్తిదారుల సమస్యలపై వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ శుక్రవారం రోజు కప్పపహాడ్ గ్రామంలోని కొప్పు గుట్ట పని ప్రదేశం వద్ద అడిగి తెలుసుకొని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గుట్టలు మొత్తం ప్రవేట్ వ్యక్తుల చేతుల్లోకి వేళ్ళి వడ్డెర వృత్తిదారుల బతుకులు రోడ్డు మీద పడ్డాయని అన్నారు. వడ్డెర వృత్తిదారులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, వెనుకబడ్డారని అన్నారు. వడ్డెర వృత్తిదారులు రాయి పని చేస్తున్న సమయంలో కాళ్ళు, చేతులు విరిగి వికలాంగులుగా మారుతున్నారని అన్నారు. సమాజ అభివృద్ధి నిర్మాణం లో తమ శ్రమ దాగి ఉందని అన్నారు. ముఖ్యంగా వడ్డెర వృత్తి దారులు ప్రాజెక్టులు, భవన నిర్మాణ రంగంలో వడ్డెర వృత్తిదారుల పాత్ర చాలా ఉందని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్లో 3 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు దేరంగుల శేఖర్, దేరంగుల అర్జున్, దేరంగుల పెద్ద రవి, దేరంగుల చిన్నరవి, దేరంగుల రాజశేఖర్, దేరంగుల శ్రీనివాస్, దేరంగుల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గం, ఉద్యోగస్తులను సన్మానించిన సర్పంచ్



రామన్నపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): మండలంలోని ఇస్కిల్ల సర్పంచ్, పాలకవర్గం 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను సర్పంచ్ బందెల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న స్కూల్ టీచర్లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ వివిధ రంగాలకు చెందిన ఉద్యోగస్తులను సర్పంచ్ ఘనంగా సత్కరించారు. ముందుగా గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని పంచాయతీ కార్యదర్శి వేణు ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ నేను పదవి చేపట్టిన నుండి చివరి రోజు వరకు మా పాలకవర్గం, ఉద్యోగస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలందరూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ కు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదిరెడ్డి, వార్డు సభ్యులు లింగయ్య, నాగేష్ సంధ్యారాణి, ముత్తమ్మ, వరమ్మ, విజయ, పిచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శులు వేణు, చంద్రశేఖర్, స్వరూప,గ్రామ స్థాయి అధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం కేతమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మొదటి ఆడ దూడ జననం

**– పరిశీలించిన జిల్లా అధికారి**



రాజపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): లింగ నిర్ధారిత వీర్యం ద్వారా వేగంగా పశుసంతతిని అభివృద్ధి చేసే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మొదటి ఆడ దూడ జన్మించింది. పశు వైద్యాధికారి చంద్రారెడ్డి వివరాలు చెప్పారు. గత సంవత్సరం మే నెలలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ద్వారా ప్రభుత్వపరంగా కృత్రిమ గర్వాధారణలో లింగ నిర్ధారిత వీర్యం పాడి రైతుల పాడి పశువులకు అందుబాటులోకి తెచ్చి శ్రద్ధ ఉన్న పాడి రైతుల పశువులకు ఇప్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా టీఎస్ యల్, డి ఎ డి ఎల్ డి ఏ ద్వారా సబ్సిడీ పై ఇట్టి వీర్యం అందుబాటులోకి తెచ్చి వాడి పశువుల సంఖ్యను వేగంగా అభివృద్ధి చేయుటకు సంకల్పించినట్లు చెప్పారు. 475 రూపాయల బదులు 250 రూపాయలకు రైతులకు అందుబాటులో తెచ్చినట్లు చెప్పారు. టీఎస్ ఎల్డీఏ ద్వారా 4246 లింగ నిర్ధారిత వీర్యం డోసులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 874 డోసులు కృత్రిమ గర్భాధారణ ద్వారా ఇచ్చినట్లు ఇందులో 489 డోసులు యాదాద్రి జిల్లాలో ఇప్పించినట్లు చెప్పారు. జన్మించిన మొదటి దూడను పరిశీలించినట్లు తెలిపారు. పాడి రైతులకు ప్రదర్శించినట్లు చెప్పారు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి వీ.కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ముఖ్య కార్యనిర్వాణాధికారి డాక్టర్ మంజువాణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి భాస్కర్ కార్యక్రమాల్ని నిర్వహించారు. రైతులు మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్, ఉపేందర్, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, మెండు వెంకటరెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచందర్, గోపాలమిత్రలు బాలకిషన్, రామచందర్, శ్రీశైలం, మహేష్, పరశురాం, శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

# ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఎమ్మెల్యే ధన్ పాల్

## సూర్యనారాయణ గుప్త కి సన్మానం

**– వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము**



పెబ్బేరు, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గా గెలిచిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డ దన్ పాల్ సూర్యనారాయణ గుప్త అభినందన సభలో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మహాసభ ప్రత్యేక ఆహ్వా నితులు గొనురు యాదగిరి, జిల్లా కోషాదికారి యెలిశెట్టి విజయ్ కుమార్, బీజేపీ వనపర్తి అధ్యకులు బచ్చు రాము, యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, కల్వ భూపేష్, చిత్తనురు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అర్బన్ నిజాంబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ తెలంగాణ రాష్ట్రంలో ఏకై ఆర్యవైశ్య నిగ ప్రజలు లలో నాకు చాలా సంబంధాలు ఉన్నాయి వారికి ఎన్నో రకాలుగా ఎన్నో విధాలుగా సేవలు చేయడం అందుకు నాకు పెద్ద ఎత్తున విజయం అందించినారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదగాలని కోరుతున్నాను అదే విధంగా భారతదేశంలో ఆర్యవైశ్యులు దాదాపు నూరు పైచిలుకు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ఉన్నారు. ఆయా రాష్ట్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశా హెూమ్ మినిస్టర్ అయిన అమీషా మన కులానికి చెందినవారు, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రోశయ్య కూడా మన ఆర్యవైశ్యుడు విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో నాలుగు సార్లు టీజీ వెంకటేష్ ఎమ్మెల్యేగా గెలుపొందినారు. అంటే విషయం ప్రజలకు సేవ చేయడానికి ముందుంటున్న ఆర్యవైశ్యులు కాబట్టి ప్రతి ఆర్యవైశ్యుడు రాజకీయంగా ఎదగాలంటే సమాజంలో సేవ వారికి కావలసిన ప్రభుత్వ పథకాలు రోడ్లు డ్రైనేజీలు కరెంటు ప్రజా సమస్యలు ఉంటే ఆర్యవైశ్యులు వెంటనే తీర్చగలుగుతారని నమ్మకం ఏర్పడాలి అప్పుడే మనమీద మనకు విజయం అందిస్తారు అని నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ తెలిపారు. కాబట్టి చతిష్గఢ్ రాష్ట్రంలో 19 మంది ఎమ్మెల్యే ఆర్యవైశ్యులు ఉన్నారు. తెలంగాణరాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదగాలని కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**– బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కునూరు శ్రీనివాస్ గౌడ్**



రామన్నపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రామన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజ్యాంగంలో 73 వ ఆర్టికల్ ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు పదవి కాలం ముగియగానే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కునూరు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికలు వెంటనే నిర్వహించకపోతే ఇప్పటికే గ్రామాలలో సమస్యలు నెలకొన్నాయని వచ్చేది వేసవి కాలం కాబట్టి సాగు త్రాగునీరుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని. ఎన్నికలు నిర్వహించడం ద్వారా సర్పంచులు అందుబాటులో ఉంటారని తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజాప్రతినిధులు ఉండడం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారెంటీ క్షేమ పథకాలు అమలుకు వీలుగా ఉంటుందని. గ్రామపంచాయతీలు అంటేనే రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన శాసనాలు వివిధ కార్యక్రమాలు అమలుపరచడానికి వారదులుగా ఉంటాయని తెలియజేశారు. అదే విధంగా అదేవిధంగా స్థానికసంస్థలో జనాభా లెక్కల ప్రకారం బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మనస్ఫూర్తిగా వెబ్ మూవీ పాటలు విడుదల

**– రైతు సమస్యలపై చిత్రం నిర్మించడం అభినంద నీయం**

**– టీ.పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి**



కోదాడ, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలు ప్రజలందరికీ అర్థమయ్యేలా వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో శ్రీ శ్రీనివాస ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రొడ్డవేని శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలో తిరుప్ ఎర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న మనస్ఫూర్తిగా వెబ్ సినిమా ఆడియో పాటలను వారి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడకు ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదిరాబిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కళాకారులకుఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. కాగా ఈ సినిమాలో హీరోలుగా విజేత సాయి, నాని ప్రతాప్, హీరోయిన్ గా భార్గవ ప్రియా నటిస్తున్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు పట్టణ యూత్ అధ్యక్షులు డేగ.శ్రీధర్, కొండల్ రెడ్డి, నటీ నటులుగా సంపేట వెంకట్, కంది బండ. ఉపేందర్ రావు, కన్నెబోయిన సత్యనారాయణ, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పేరు పై అవార్డు ప్రకటన చేయడం హర్షనీయం

**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన తెలంగాణ సమాజం గర్విస్తుంది**

**– తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాంచంద్రారెడ్డి**



పెబ్బేరు, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం చలన చిత్ర కళాకారులకు అందించే నంది అవార్డు పేరును గద్దర్ అవార్డుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన తెలంగాణ సమాజం గర్విస్తుందని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాంచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన మాట్లాడుతూ నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో గత యాభై యేండ్లుగా జరిగిన పరిణామాలలో గద్దర్ ప్రమేయం వుందని ఆయన అన్నాడు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన కవిగా, వాగ్గేయకారుడిగా కీలకంగా పనిచేశాడని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన క్రియాశీలంగా పని చేశాడని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం అవతరించిన తర్వాత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమ ఆశలు, ఆశయాలు నెరవేరలేదని, దొరల పాలనకు వ్యతిరేకంగా ఆయన చివరి క్షణం వరకు పోరాడారు. ఆయన పోరాటాన్ని, త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవించడం సంతృప్తిని కలిగించిందని బి.రాంచంద్రారెడ్డి అన్నారు. గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించడమే గాకుండా నంది అవార్డులను ఇప్పటి నుండి గద్దర్ అవార్డులుగా ఇస్తామని ప్రకటించి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల హృదయాలను గెలుచుకున్నాడని ఆయన అన్నారు.

# ఏటునాగారం మండల పరిధిలో పంచాయితీలకు నియమితులైన ప్రత్యేక అధికారులు

ఏటునాగారం, ఫిబ్రవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ల పదవీ కాలం, పూర్తి అయినందున ప్రత్యేక పరిపాలన అధికారులను ప్రభుత్వం ఎట్టకేలకు నియమించింది. అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మండలంలో 12 గ్రామ పంచాయతీలు ఉండగా, అన్నీ శాఖల అధికారులను వివిధ గ్రామ పంచాయతీలకు నియమించారు. వాటి యొక్క వివరాలను ఎంపీడీఓ కుమార్ విలేకరులకు శుక్రవారం విడుదల చేశారు. అల్లంవారి ఘనపురంనకు అశోక్, చెల్పక కు రాంచరణ్, చిన్న బోయినపల్లికి ఖాజా మోహినోద్దీన్, కొండాయికి వేణుగోపాల్, కోయగూడా ఎల్లపూర్కు సాంబశివరావు, ముల్లేకట్టకు అనీల్ కుమార్, రామన్నగూడెంకు రాజ మొగిలి, రోహిర్ కు మోహన్, శంకరాజు పల్లికు కుమార్, శాపల్లి కి,భిక్షపతి, శివాపూర్ కు రాజేశ్వరరావు పరిపాలన అధికారులుగా నియమించారు.

# బెజుగం రాజేశ్వర్ గుప్తా కు ప్రశంసల వెల్లువ



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రాజాపేట గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా 5 సంవత్సరాల కాలం పాటు కొనసాగిన బెజుగం రాజేశ్వర్ గుప్తా ను పలువురు అభినందిస్తూ ప్రశంసించారు. శుక్రవారం రాజాపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకవర్గం వీడ్కోలు అభినందన సమావేశంలో పాల్గొన్న పలువురు ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ ను ప్రశంసల్లో ముంచెత్తారు. అభివృద్ధిలో సమస్యల పరిష్కారంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు, దాతృత్వం, బహుమతుల ప్రధానం, విద్యార్థులకు ప్రోత్సాహం, కరోనా సమయంలో ప్రజలకు సేవాదాతృత్వాన్ని అందించడం లాంటి కార్యక్రమాలను అందించడంతో పాటు పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారం పాఠశాలలో అభివృద్ధి పనులకు సహకారం అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలో వికలాంగుల పాఠశాలల్లో పిల్లలకి ప్రోత్సాహకంగా బహుమతులు ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలను బెజుగం రాజేశ్వర్ గుప్తా చేపట్టారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు బెజుగం రాజేశ్వర్ ను శాలువా పూలమాల జ్ఞాపికలతో సత్కరించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



రామన్నపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని వెల్లంకి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాబోయే నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిను నల్గొండ లోని వారి నివాసంలో కలిసి శాలువా కప్పి బోకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జంపాల వెంకట అరవింద్, తలారి శేఖర్, కోరబోయిన నరసింహ, కొరబోయిన మధు, నకీరేకంటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యూపీహెచ్‌సీ సెంటర్ ఏర్పాటుకు రూ.1.43 కోట్లు మంజూరు



నాగారం, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రఘునాథ్ స్వామిని యూపీహెచ్‌సీ సెంటర్ ఏర్పాటుకై కలిశారు. సానుకూలంగా స్పందించిన వైద్య అధికారి మున్సిపాలిటీలో యూపీహెచ్‌సీ సెంటర్ మంజూరు పత్రాన్ని చైర్మన్ చంద్రారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా రూ. 1.43 కోట్లు మంజూరు చేయడంతో మున్సిపల్ చైర్మన్ ఆరోగ్యశాఖ అధికారి రఘునాథ్ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుడి స్మారకార్థం అన్నదాన కార్యక్రమం



పెబ్బేరు, పిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సత్యరాజు ఇటీవలే అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పట్టణానికి చెందిన మిత్ర బృందం శుక్రవారం జూరాల క్యాంపు క్రీడా మైదానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.బాలవర్ధన్, శ్రీనువాసు, ఏఈ, మోహన్ చారి, పెద్దరాములు, వెంకట్రాములు, బిసన్న, కిరణ్ కుమార్ గౌడ్, గోపాలకృష్ణ, అశోక్, కుమార్, రంజిత్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ కరపత్రాల ఆవిష్కరణ



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, కురారం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 16వ, తేది భారత్ బంద్ కు మద్దతుగా కరపత్రం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నరేంద్ర మోడీ తక్షణమే రైతులపై పెట్టిన అక్రమ కేసులను నల్ల చట్టాలను రద్దు చేస్తానని పార్లమెంట్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అన్ని కార్మిక సంఘాల తోటి రైతు సంఘాలతోటి విద్యార్థి యువజన మహిళ అందరూ కలిసి భారత్ బంద్ విజయవంతం చేయాలని దేశవ్యాప్తంగా ఈ ఉద్యమం విజయవంతం చేయాలన్నారు.

# భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన

### మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, : రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరగుతుందని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల బ్యానర్లు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవా లు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయా ణం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. స్పష్టమైన ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమో దు, ఓటరు జాబితా సవరణ, మార్పు లు, తొలగింపుల కోసం జిల్లాలో ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమో దు, సవరణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు, సవరణ, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6,7,8 పారాలు బూత్ స్థాయి అధికారుల వద్ద అందు బాటులో ఉంటాయని తెలిపారు. పాలనలో ఉత్తమప్రతిభ చూపిన ప్రభు త్వ ఉద్యోగుల(సివిల్ సర్వెంట్స్)కు అందించేందుకు ప్రధానమంత్రి పురస్కారాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. న్యూఢిల్లీ నుంచి కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా



ఫిర్యాదుల విభాగం సంయుక్త కా ర్యదర్శి నిర్వహించిన వీడియోకా న్ఫరెన్స్‌లో నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాల యం నుంచి బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాటగిరి 1లో 12 ప్రాధాన్యతల కింద ఉత్తమప్రతిభ చూపిన వారికి 10 అవార్డులు, క్యాటగిరి 2 కేంద్ర, రాష్ట్ర జి ల్లాల వారీగా ఆవిష్కరణల విభాగంలో ఉత్తమ సేవలందించిన వారికి 6 అవార్డు లు అందిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1, 2021 నుంచి జనవరి 31, 2024 మధ్యకాలంలో చేసిన సేవలకు ఈ పురస్కారాలు అందిస్తారని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, 5 దశలలో పరిశీలన జరుగుతుందని తెలిపా రు. తుది దశలో పురస్కార గ్రహీతలను ప్రధానమంత్రి ఆమోదిస్తారని, ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### మహిళా సంఘాల ఆధ్వర్యంలో

# నూనె తయారీ కేంద్రం



సిర్పూర్(యు) : మండల కేం ద్రంలోని ఐకేపీ స్త్రీనిధి భవనంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచి నూనె తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ బుధవారం ప్రారంభించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఐటీడీఏ ద్వారా రూ. 18 లక్షల తో ఈ నూనె తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ మిల్లు దోహ దం చేస్తుందన్నారు. ఇప్ప పరక నూనెతో పాటు వేరుశనగ, నువ్వుల నూనె తయారు చేస్తారని తెలిపారు. 200 గ్రాముల నూనె ధర రూ.150, లీటరు నూనె ధర రూ. 750 ఉం టుందని ఏపీఎం వెంకట రెడ్డి తెలిపారు. సొం త నూనె ధాన్యాలు తీసుకువస్తే కిలోకు రూ. 30 తీసుకుంటామన్నారు. 10 కిలోల ధాన్యాలకు 3.5 లీటర్ల నూనె వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రె శివాజీ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తొడసం ధర్మరావ్, సర్పంచులు ఆత్రం వీణాబాయి, పెందోర్ నాగోరావ్, ఎంపీటీసీ గేడాం సార్జాబాయి, ఎంపీడీవో మధుసూదన్, డీఆర్డీవో సురేందర్ ఉన్నారు.

# కేసీఆర్ సర్కారు నిధులతోనే అభివృద్ధి పనులు

### మంచిర్యాల

### మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల : కేసీఆర్ సర్కారు విడుదల చేసిన నిధులతోనే మంచిర్యాల పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే నడిపె ల్లి దివాకర్‌రావు అన్నారు. పట్టణంలోని సున్నంబట్టి వాడలో జాతీయ రహదారి నిర్మాణ పనులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడు తూ గత ప్రభుత్వంలో ఆనాటి సీఎం కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యే ఉన్నప్పుడు మంజూరు చేయించిన అభివృద్ధి పనుల్లో భాగంగా పాత మంచిర్యాల నుంచి ఓవర్ బ్రిడ్జి వరకు రూ.12.39 కోట్లతో రోడ్డుకి ఇరువైపులా వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఓవర్ బ్రిడ్జి నుంచి తోళ్లవాగు వరకు రూ.15.14 కోట్లతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, రోడ్డు కి ఇరువై పులా డ్రైన్, ఓవర్‌బ్రిడ్జి పైన హైపర్‌పాలిస్టర్ షీట్‌తో డాంబర్ రోడ్ వేయడం జరుగుతుందన్నారు. తోళ్లవాగు నుంచి రసూలుపల్లె వరకు రూ. 59.79 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ,రోడ్డు వెడల్పు, ఫారెస్ట్ క్లియరెన్స్ మినహా దాదాపు పనులు పూర్తయినట్లు తెలిపారు. ఐబీ



నుంచి బెల్లంపెల్లి వరకు రూ.14. 28కోట్లతో పాత ఆర్అండ్‌బీ రోడ్‌ని బాగు చేయడం, ఐబీ నుంచి శ్రీనివాస గార్డెన్ వరకు రూ.35 కోట్లతో డ్రైన్, డివైడర్, సెంట్రల్ లైటింగ్‌లకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇలా జిల్లా కేంద్రంలో రూ. 136.60కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని దివాకర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సుదమల్ల హరికృష్ణ, గాదె సత్యం, బోరిగాం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, పడాల రామన్న, పడాల రవీందర్, చంద్రశేఖర్ హండే, బగ్గని రవి, శ్రీపతి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ



వేములవాడ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని, ఈ గెలుపును ప్రజలు తమ గెలుపుగా భావిస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరాం పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు పౌర సన్మాన కార్యక్రమాన్ని పట్టణ ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజా సంఘాలు, ప్రముఖులు కలిసి ఆది శ్రీనివాస్‌కు పౌర సన్మానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వేములవా డలో బలమైన శక్తులను తట్టుకొని నిలబడటం ఒక గొప్ప ధైర్యమన్నారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు పన్నినా పేదల నాయకుడు, ప్రశ్నించే గొంతుకైన ఆది శ్రీనివాస్‌కు పట్టం కట్టారని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి పేర గత ప్రభుత్వం రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందని, తీరా చూస్తే రాష్ట్రం అంతటా సమస్యలే మిగిలాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ఇప్పుడే తెలంగాణ వచ్చిందని ప్రజలు భావిస్తున్నారని, ప్రజల భుజాలపై బరువు దిగిపోయిందని పేర్కొన్నారు. మొన్న గెలుపు తెలంగాణ ప్రజల విజయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన వాడిగా తనను ఆదరించిన ప్రజలకు ఎళ్లవేళలా సేవలందిస్తానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా రూ. వంద కోట్లు ఇస్తామని ప్రకటించి ఇవ్వలేదని, గుడి చెరువు అభివృద్ధి జరగలేదని, వంతెన నిర్మాణం పూర్తి కాలేదని విమర్శించారు. వేములవా డను ప్రముఖ పర్యాటక కేందంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.వేములవాడలో బలమైన శక్తులను తట్టుకొని నిలబడటం ఒక గొప్ప ధైర్యమన్నారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు పన్నినా పేదల నాయకుడు, ప్రశ్నించే గొంతుకైన ఆది శ్రీనివాస్‌కు పట్టం కట్టారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కోదండరాం, ఆది శ్రీనివా స్‌లను గజమాలతో ఘనంగా సత్కరించి రాజన్న చిత్రపటం అందజేశా రు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు తిరుమల్‌గౌడ్,

జన సమితి జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, పంజాల వెంకటేశ్వర్లు, బుస్స శ్రీనివాస్, దశరథం, బాశెట్టి రవీందర్, నగుబోతు రవీందర్, తడగొండ సత్తయ్య, దుర్మట్ల హారిక, పెంట రాజు, అంజయ్య, రమేశ్, మహేశ్, పోశెట్టి, సత్యనారాయణ, కౌన్సిలర్ బింగి మహేశ్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అజ్జకొల్లు గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో



దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, అజ్జకొల్లు గ్రామానికి నూతన స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీడీవో నాగేంద్రం ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి సాయిబాబా, తోకల రవి ఎద్దుల లోకేష్, సూతరం మహేష్, మహేందర్ నాయుడు, దేవేందర్, రాములు, చెన్నప్ప, సుతారం రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ సాయం



రాజపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, బసంతపురం గ్రామం లో వడ్లకొండ రాజు గుడిసె కాలిపోయినందున కుటుంబ సభ్యులకు బూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీ భూర నర్సయ్య గౌడ్ సహకారంతో రూ.5000/- రూపాయలు శుక్రవారం అందచేసారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శివ గౌడ్, బీజేపీ గ్రామ ప్రధాన కార్యదర్శి మనికుమర్ రెడ్డి, మెండు మనీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసి పదవి విరమణ పొందుతున్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గౌటే లక్ష్మణ్, కాలే సుమలత, రామ్ గొల్ల శ్రీనివాస్, పెద్దొల్ల ప్రభాకర్, కాలే ఉప్పలయ్య, కాగల భరత్, తదితరులున్నారు.

## ప్రత్యేక అధికారి దినకర్ కు సన్మానం



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): రాజపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన దినకర్ ను శుక్రవారం పలువురు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి అశోక్ గౌడ్, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, జన్నె సిద్ధులు, శంకర్ బీరప్పలు, తదితరులు ఉన్నారు.

## జాల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు కు సన్మానం



రాజాపేట, ఫిబ్రవరి 02(తీన్మార్ న్యూస్): జాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన వెంకటేశ్వర్లు ను శుక్రవారం పలువురు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి,కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# అక్షర ప్రగతికి పంచ సూత్రాలు

పెద్దపల్లి కలెక్టరేట్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల గైర్హాజరు శాతం పెరుగుతుండటం ఉత్తీర్ణతపై ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో సర్కారు బోధనను మెరుగుపరచడంపై కలెక్టర్ ముజామిల్‌ఖాన్ ప్రత్యేక దృష్టి సారించారు. పిల్లల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు పంచ సూత్రాల కార్యక్రమం ప్రారంభించారు. కిచెన్ గార్డెన్, విద్యార్థుల ప్రతిభను లేఖల ద్వారా తల్లిదండ్రులకు పంపుతుండటం వంటి కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ఆధారంగా మూడు విభాగాలుగా విభజిస్తున్నారు. వీటి ఆధారంగా పిల్లలు నల్లబల్లపై రాయించడం, ధారాళంగా చదివించడం, చదివిన పాఠాన్ని గుర్తుంచుకునేలా చేయడానికి ఉపాధ్యాయులు యత్నిస్తున్నారు. పాఠ్యాంశాలపై పట్టు పెంచే దిశగా బోధిస్తున్నారు. తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలతో పాటు వీటిని పకడ్బందీగా అమలు చేస్తుండటంతో పిల్లల్లో సామర్థ్యాలు పెరుగుతున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ 'పంచసూత్రాల' కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండేసి, తల్లిదండ్రులకు ఒక దాంట్లో భాగస్వాములుగా ఉంటారు. హాజరు కావడంతో పాటు పిల్లల మానసిక, వ్యక్తిత్వం ఆధారంగా అర్థమయ్యేలా బోధించాలి. పాఠశాలల్లో కృత్యాధార బోధన, విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించడం తదితర అంశాలను తల్లిదండ్రులు కచ్చితంగా వీడియోల ద్వారా వీక్షించి సందేహాలు నివృత్తి చేసుకోవాల్సి ఉంటుంది. బోధన తీరు.. పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు? నల్లబల్లపై సాధన తదితర అంశాలను ఉపాధ్యాయులు వీడియోలో చిత్రీకరిస్తున్నారు. తరగతి వారీగా తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూప్‌నకు పంపిస్తున్నారు. పాఠాలు బోధిస్తుంటే




పిల్లల స్పందన ఎలా ఉంటోంది? అర్థం చేసుకుంటున్నారా..! అనే విషయం తల్లిదండ్రులు తెలుసుకునేందుకు ఈ విధానం దోహదపడుతుంది. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో వీడియోలను డిజిటల్ తెరపై ప్రదర్శిస్తున్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ఇన్‌ఛార్జులుగా నియమించారు. పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతులను వారానికి రెండు సార్లు సందర్శిస్తున్నారు. నిశితంగా పరిశీలించి కలెక్టర్‌కు నివేదిస్తున్నారు. జిల్లా స్థాయిలో పాఠశాల వారీగా సమీక్షిస్తున్నారు. పదో తరగతి ఫలితాల ప్రాధాన్యంపై తల్లిదండ్రులకు లేఖలు రాస్తున్నారు. పాఠ్యాంశాలపై సాధన, స్టడీమెటీరియల్ పంపిణీ, వెనుకబడిన వారి దత్తత, సిలబస్ పూర్తి చేయడం, ఇంటి వద్ద తల్లిదండ్రుల పర్యవేక్షణ అంశాలపై లేఖలో వివరిస్తున్నారు.

## గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల

# పాలన దిశగా అడుగులు ?

కైలాస్‌నగర్: గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన దిశగా అడుగులు పడుతున ప్రస్తుత పాలకవర్గాల గడువు ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీతో ముగి యనుంది. ఆలోగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూ ర్తి చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వర కు ఎలాంటి ఏర్పాట్లు చేపట్టకపోవడం గమనార్హం. పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు పంచాయతీ ఎన్నికలను నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రత్యేకాధికారులను నియమించేందుకు యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు అందనప్పటికీ అప్పటికప్పుడు ఇబ్బందులు పడకుండా ఉండేలా జిల్లా పంచాయతీ అధికారులు అంతర్గతంగా ఎన్నికలకు సంబంధం లేనటువంటి మండల స్థాయి అధికారుల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైనట్లుగా తెలుస్తోంది. జిల్లాలో 468 గ్రామ పంచాయతీలుండగా, 3,830 వార్డు సభ్యుల స్థానాలున్నాయి. 2019లో వీటికి మూడు విడతలుగా ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు నిర్వహించింది. ఇందులో గెలుపొందిన సర్పంచ్‌లు ఫి బ్రవరి 2న బాధ్యతలు స్వీకరించారు. మరో 16 రో జుల్లో వీరి పదవీకాలం ముగియనుంది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ఏర్పాట్లు చేపట్టలేదు. లోక్‌సభ ఎన్నికలు ముగిసేదాకా ఆగాలని కాంగ్రెస్ ప్ర భుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పెషలాఫీసర్ల పాలనకు మొగ్గు చూపే అవకాశమున్నట్లు సమాచారం. ప్రస్తుత సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినా వారినే పర్సన్ ఇన్‌చార్జీలుగా కొనసాగించే అవకాశం లేదు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన నూత న పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పాలకవర్గాల గడువు ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాలి. లేదంటే ప్రత్యేకాధికారులకు బాధ్యతలు అప్ప గించా లని చట్టంలో స్పష్టం చేసింది. ఈ దిశగానే ప్రభుత్వం యోచి



స్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు అందకపోయినప్పటికీ అంతర్గత ఆదేశాల మేరకు ఆయా పంచా యతీల పర్సన్ ఇన్‌చార్జీలుగా నియమించే అధికారు ల వివరాలను ఉన్నతాధికారులు సేకరిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎంపీ ఎన్నికలకు సంబంధం లేనటువంటి వారిని గుర్తిస్తున్నారు. బోథ్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, బేల వంటి మేజర్ గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా ని యమించే అవకాశముందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. మిగతా పంచాయ తీలకు ఎన్నికలతో ప్ర త్యక్ష సంబంధం లేని మండలస్థాయి అధికారులను నియమించనున్నట్లుగా తెలుస్తోంది. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలనకు సంబంధించి ప్రభుత్వం ఇంకా ఎలాంటి అధికారిక ఉత్తర్వులు రాలేదు. నిర్దిష్ట గడువులోపు ఎన్నికలకు అవకాశం లేకపోవడంతో స్పెషలాఫీసర్ల పాలనకే అవకాశముంటుంది. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

## సమీపిస్తున్న జాతర..

# ఇంకా మేలుకోని యంత్రాంగం!



గోదావరిఖని: వనదేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తోంది. రామగుండం కోల్‌బెల్టు ప్రాంతంలో భారీ ఎత్తున వేడుకలను నిర్వహిస్తుండగా అధికార యంత్రాంగం ఇంకా పనులు మొదలు పెట్టలేదు. దాదాపు ఆరు నుంచి ఎనిమిది లక్షల మంది భక్తులు హాజరయ్యే జాతరకు ఏర్పాటలను స్థానిక పరిశ్రమలతో పాటు నగరపాలక సంస్థ చేపట్టనుంది. గోదావరినది ఒడ్డున నిర్వహించే జాతరకు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. ఈసారి జాతర ప్రాంగణంలో చెత్తను వేయడం వల్ల ఈ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తోంది. దీనిని శుభ్రం చేసేందుకే కనీసం 20 రోజుల సమయం పడుతుంది. సమయం దగ్గరపడుతుండటంతో ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా చెత్తకుప్పల సమస్య జాతర ప్రాంగణంలో నెలకొంది. నగరపాలక సంస్థ సిబ్బంది సేకరించిన చెత్తను జాతర ప్రాంగణంలోని ఖాళీస్థలంలో డంప్ చేశారు. దీంతో పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్రంగా మారాయి. ఈ చెత్తను తొలగించడానికే చాలా సమయం పడుతుంది. జాతర ప్రాంతానికి వెళ్లే రహదారికి ఇరువైపులా, వెనుక నుంచి వచ్చే మరో రహదారికి ఇరువైపులా చెత్తకుప్పలను డంప్ చేశారు. భక్తులు విడిది చేసే ప్రాంతాలన్నీ వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధం వ్యాపించింది. భక్తులు స్నానాలు ఆచరించే ప్రాంగణం దుర్గంధభరితంగా మారింది. గోదావరినది ఒడ్డున చెత్తకుప్పలతో పాటు వ్యర్థాలు చేరి కంపు కొడుతున్నాయి. పక్కనే స్నానఘట్టాలు ఉండటంతో వెంటనే శుభ్రం చేయకుంటే అక్కడ పుణ్యస్నానాలు ఆచరించడం సాధ్యం కాదు. నది ఒడ్డున చేరిన వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. చెత్తకుప్పలతో పాటు పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా ఉన్నాయి. జల్లు స్నానాలకు సైతం ఇదే ప్రాంతంలో ఏర్పాట్లు చేయనున్నారు. అధికార యంత్రాంగం వెంటనే దీనిపై దృష్టి సారించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. సమ్మక్క సారలమ్మ జాతర ఆవర ణలో చెట్ల పొదలు పెరిగాయి.

జాతర ప్రహరీ పక్కన, లోపలి భాగంలో పిచ్చి మొక్కలు పెరిగి ఆవరణ మొత్తం నిండిపోయాయి. అమ్మవార్ల గద్దెలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఉన్న ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలి. ఆవరణను శుభ్రం చేయ డంతో పాటు గద్దెలకు రంగులు వేయాల్సి ఉంది. సమయం తక్కువగా ఉండటంతో జాతర నిర్వాహణకు ఏర్పాట్లపై వేగం పెంచాలి. భక్తులకు సౌకర్యాల విషయంలో అధికార యంత్రాంగం దృష్టి సారించాలి.

విద్యుత్తు దీపాలతో పాటు నీటి సౌకర్యం కల్పించే విషయంలో పనులు చేపట్టాలి. జాతరకు చేరుకునే రెండు మార్గాలకు ఇరువైపులా భక్తులు విడిది చేసే విధంగా ప్రాంతాన్ని చదును చేయాలి. దర్శనం కోసం వచ్చే భక్తుల క్యూలైన్ కోసం బారికేడ్లు నిర్మించాలి. స్నానఘట్టాల వద్ద జల్లు స్నానాలకు నల్లాలు బిగించాలి. మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆయా పనులను ఇప్పటి నుంచి పనులు మొదలు పెడితేనే భక్తులకు సమకూరుతాయి. ఆయా అంశాలపై అధికారులు, పాలకులు దృష్టి సారించాలని నగర ప్రజలు కోరుతున్నారు.


# రైతులకు సాగునీటి భరోసా కల్పించాలి




నర్సంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీటి విషయంలో భరోసా కల్పించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు, కాంగ్రెస్ నాయకుల ప్రకటనలతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ సర్కార్ నర్సంపేట నియోజకవర్గంలో ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ ప్రకారం గోదావరి జలాలను తీసుకొచ్చి నాలుగేళ్లపాటు రెండు పంటలకు సమృద్ధిగా నీరందించినట్లు గుర్తుచేశారు. ప్రత్యేక ప్రణాళికతో గోదావరి జలాలను తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందిస్తుందా? లేదా? అని రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సాగునీటిపై ఒక్కసారైనా అధికారులతో సమీక్షించారా అని ప్రశ్నించారు. గతంలో పూడుకుపోయిన డీబీఎం 38, 40, 48 కాల్వలను తాము పునరుద్ధరించి, కాకతీయ కాల్వపై క్రాస్ రెగ్యులేటరీ నిర్మించి సమృద్ధిగా నీరందించి పంటల సాగుకు కృషి చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరందించామని స్పష్టం చేశారు. గతంలో పాకాలకు గోదావరి జలాలు రావడం బూటకమని కాంగ్రెస్ నాయకులు అన్నారని, ఇప్పుడు ఏ ప్రాతిపదికన తైబందీ ఖరారు చేశారో ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీళు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సమక్షంలో 100 శాతం తైబందీని ఖరారు చేసిన తర్వాత రైతులు నార్లు పోసుకున్నారని గుర్తుచేశారు. తక్షణమే ఎమ్మెల్యే దొంతి సాగునీటిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించి, రైతుల అయోమయానికి తెరదించాలని పెద్ది డిమాండ్ చేశారు. సమావేశంలో ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బీఆర్ఎస్ ఖానాపురం మండల అధ్యక్షుడు వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ ఉపేందర్‌రెడ్డి, సుధాకర్, యువరాజు పాల్గొన్నారు.

# అసంపూర్తి నిర్మాణాలు.. అంగన్‌వాడీల్లో అవస్థలు

ముస్తాబాద్: అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులు నిధుల లేమితో ముందుకు సాగడం లేదు. మరోవైపు కనీస సౌకర్యాలు లేక చిన్నారులు ఆట పాటల చదువులకు దూరమవుతున్నారు. ఇరుకు గదుల్లో అరకొర వసతుల మధ్య ఏళ్ల తరబడి కాలం వెల్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది. ముస్తాబాద్ మండలంలో 22 గ్రామాలకు గాను 52 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. మినీ కేంద్రం ఒకటి ఉంది. 23 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 28 కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల గదుల్లో, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. 52 అంగన్‌వాడీ కేంద్రాలకుగాను 5 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అన్ని కేంద్రాల్లో కలిపి 2,364 మంది చిన్నారులు ఉన్నారు. మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలోని ఒకే గదిలో ఏళ్ల తరబడి నాలుగు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పోత్గల్‌లో అంబేద్కర్‌నగర్‌లోని మహిళా సంఘం అద్దె భవనంలో కొనసాగుతోంది. ఇరుకు గదుల్లో చిన్నారుల చదువులు కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల సమీపంలో సరైన స్థలం లేకపోవడంతో పెరటి తోటలు కనిపించే దాఖలాలు లేవని చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు కాగా ఒక్కో భవనం రూ. 7 లక్షల వ్య యంతో నిర్మాణ పనులు ప్రారంభించారు. ముస్తాబాద్ మండల వనరుల కేంద్రం సమీపంలో, పోత్గల్ ప్రాథమిక పాఠశాల (కట్టమీది బడి) ఆవరణలో, గన్నెవారిపల్లెలో ప్రాథమిక పాఠశాల పక్కనే అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ముస్తాబాద్, పోత్గల్, గన్నెవారిపల్లెలో నిధుల లేమితో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. మరో రూ. 7 లక్షలు మంజూరు చేస్తే పనులు పూర్తవుతాయని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. అదే



డీఎంఎఫ్‌టీ నిధులు ఒకేసారి రూ. 14 లక్షలు మంజూరు చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీ రెండు పడక గదుల ఇళ్ల మధ్య నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రం పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నారు. మిగిలిన వాటికి కూడా నిధులు మంజూరు చేసి భవనాల పూర్తికి అధికా రులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. డీఎంఎఫ్‌టీ నిధులతో మూడు గ్రామాల్లో ఒక్కొక్కటి రూ.7 లక్షల చొప్పున మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరయ్యాయి. ముస్తాబాద్, పోత్గల్, గన్నెవారిపల్లె గ్రామాల్లో నూతన భవన నిర్మాణాలు చేపట్టాం. అయితే నిధుల లేమితో పనులు మధ్యలో నిలిచిపోయాయి. మరో రూ. 7 లక్షల చొప్పున మంజూరు చేస్తే పూర్తయ్యే అవకాశం ఉంది. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలోని భవనం పనులు చివరి దశకు చేరుకున్నాయి. భవనాన్ని త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నాం. మూడు గ్రామాల్లో నిలిచిపోయిన భవనాలకు నిధులు రాగానే పనులు ప్రారంభించేందుకు చొరవ చూపుతాం.

## జిల్లాలో అంగన్‌వాడీలు అప్‌గ్రేడ్

# ఈ నెల నుంచే మినీ టీచర్లకు కొత్త జీతాలు

భద్రాద్రి కొత్తగూడెం : మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలో నడుస్తున్న మినీ అంగన్‌వాడీలు మెయిన్ అంగన్‌వాడీలుగా మారాయి. దీంతో మినీ అంగన్‌వాడీ టీచర్లు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్ అయ్యారు. ఈ ప్రతిపాదన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పురుడు పోసుకోగా.. ఎన్నికల నేపథ్యంలో అమలు కాలేదు. ప్రస్తుతం ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో మెయిన్ అంగన్‌వాడీలుగా మారడంతో టీచర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు 1,434 ఉండగా.. మినీ కేంద్రాలు 626 ఉన్నాయి. మొత్తం 11 ప్రాజెక్టుల్లో అంగన్‌వాడీ సేవలు పిల్లలు, బాలింతలు, తల్లులకు అందుతున్నాయి. తక్కువ కుటుంబాలు, రెవెన్యూ గ్రామాలకు ఆవాసాలు దూరంగా ఉండడం కారణంగా అప్పట్లో(పదేళ్ల క్రితం) మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న తల్లులు, పిల్లలకు ఫీడింగ్‌తోపాటు ఇమ్యునైజేషన్ కోసం ఏర్పాటు చేసిన ఈ మినీ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో కుటుంబాలు పెరగడంతో ప్రస్తుతం సేవలు చేయడం ఇబ్బందికరంగా మారింది. మినీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా, టీచర్ పోస్టును ఒకరే నిర్వహించాలి. కుటుంబాలు సంఖ్య పెరిగిన తర్వాత సేవలు అందించడం ఇబ్బందిగా ఉన్నందున మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని కమిషనర్ దృష్టికి రావడంతో అది ప్రభుత్వ పరిశీలనకు వెళ్లి గ్రీన్‌సిగ్నల్ పడింది. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీ టీచర్లకు సమ్మె సమయంలో హామీ ఇచ్చారు. కొత్త పీఆర్‌సీలో వేతనాలు అందరిలాగే పెంచడంతోపాటు మినీలను అప్‌గ్రేడ్ చేస్తామని



ప్రభుత్వ అనుమతి కూడా తీసుకున్న సంగతి తెలిసిందే. మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అప్‌గ్రేడ్ కావడంతో కొత్తగా ఆయాల పోస్టులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. మినీ అంగన్‌వాడీ టీచర్ల జీతం పెరిగింది. ప్రస్తుతం తీసుకుంటున్న జీతం రూ.7,800 కాగా.. ఈ నెల నుంచి రూ.13,650 తీసుకోనున్నారు. దీంతో మినీ టీచర్లలో ఆనందం వెల్లివిరుస్తున్నది. ఇదేకాక కొత్తగా ఆయా పోస్టులు పెరగడంతో స్థానిక మహిళలు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఆయా పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు సమాచారం. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చడంలో ఆ శాఖ కొన్ని నిబంధనలను విధించింది. గిరిజన ప్రాంతాల్లో 300 కుటుంబాలకు పైగా ఉన్న గ్రామంలో ఉన్న సెంటర్‌ను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రంగా చేయాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతం, అర్బన్ ఏరియాలో 400 కుటుంబాలు ఉన్న సెంటర్లను ప్రధాన సెంటర్లగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపారు.

# మూడో లైన్‌పై రైళ్ల రవాణాకు గ్రీన్ సిగ్నల్

కాజీపేట : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్ - బల్లార్ష సెక్షన్‌లోని మూడో లైన్ రైళ్లు పరుగులు పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మార్గంలో నిత్యం వందలాది గూడ్స్, ప్రయాణికుల రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా రద్దీగా ఉంటోంది. దీంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎంపీలు బల్లార్ష-కాజీపేట రైల్వే జంక్షన్‌కు మూడో లేన్ ఏర్పాటు చేయాలని పలు దఫాలుగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేశారు. ఈమేరకు కేంద్రం 2015-16 రైల్వే బడ్జెట్‌లో కాజీపేట రైల్వే జంక్షన్- బల్లార్ష సెక్షన్‌లో (తెలంగాణ, మహారాష్ట్రలలో) హసన్‌పర్తి రోడ్డు – రైల్వేస్టేషన్ వరకు 202 కిలోమీటర్ల మూడో నిర్మాణానికి రైల్వేబోర్డు రూ.2,063కోట్ల నిధులను మంజూరు చేసింది. పనులు యుద్ధప్రాతిపాదికన జరిగాయి. రైల్వేశాఖ రాఘవపూర్ –మందమర్రి వరకు 33కిలోమీటర్లు, సిర్పూర్ కాగజ్‌నగర్ – మాణిక్‌ఘర్ వరకు 60 కిలోమీటర్ల మూడో లైన్‌ను గతంలోనే పూర్తి చేయగా హసన్‌పర్తి రోడ్డు – ఉప్పల్ రైల్వేస్టేషన్ వరకు మూడోలైన్ పనులు అన్ని విధాలా కావడంతో ఇటీవల రైల్వే జీఎం ఏకే జైన్ ఆదేశాలతో రైల్వే ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి ఆ పట్టాల మీదుగా గూడ్స్, ప్యాసింజర్ రైళ్లను నడిపించవచ్చని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హసన్‌పర్తి రోడ్డు – మాణిక్‌ఘర్ రైల్వేస్టేషన్ వరకు మూడో లైన్‌లో రైళ్లు షురువైతే మహారాష్ట్రలోని మాణిక్‌ఘర్‌కు నేరుగా రైళ్లు అధికారులు చెబుతున్నారు.

# వరుసగా ఏటీఎంలు ధ్వంసం.. ఒకరి అరెస్టు

వినాయక్‌నగర్ : నిజామాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు మద్యానికి బానిసగా మారి, డబ్బుల కోసం ఏటీఎంలను ధ్వంసం చేస్తున్నాడు. నెలవ్యవధిలో రెండుసార్లు ఏటీఎంలను ధ్వంసం చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ఏసీపీ కార్యాలయంలో సీసీఎస్, నిజామాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ విజయసారథి, నగర సీఐ నరహరి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని మిర్చికాంపౌండ్‌కు చెందిన యువకుడు పడమటి రమేశ్ కూలీ పనిచేస్తాడని తెలిపారు. మద్యానికి బానిసగా మారి, డబ్బుల కోసం డిసెంబర్ 18న రాత్రి అర్సపల్లి వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసి, నగదు దొంగిలించడానికి యత్నించాడని వెల్లడించారు. అదే సమయంలో ఏటీఎం సెంటర్‌లోని అలారం మోగడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు. ఈనెల 16న గోశాల రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం మిషన్‌ను రాడ్‌తో ధ్వంసం చేశాడు. అలారం మోగిన వెంటనే పరారయ్యాడని, ఈ కేసును ఛేదించిన నగర సీఐ నరహరి, వన్‌టౌన్ ఎస్సై-2 విష్ణుప్రకాశ్, ఏఎస్సై షకీల్, సిబ్బంది గంగారాం, మధును ఇన్‌చార్జి ఏసీపీ అభినందించారు. జల్సాలకు అలవాటు పడి బైక్‌లను చోరీ చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీసీఎస్, నిజామాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ విజయసారథి వెల్లడించారు. జిల్లాకేంద్రం




లోని చంద్రానగర్‌కు చెందిన న్యాలకంటి శేఖర్ (ల్యాబ్ టెక్నీషియన్), సీతారాంనగర్ కాలనీకి చెందిన అక్నోర్ సతీశ్ (కార్పెంటర్) కలిసి బైక్‌లు చోరీలు చేసినట్లు వెల్లడించారు. నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో రెండు బైకులు, ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు బైక్‌లను చోరీచేసినట్లు తెలిపారు. చోరీ చేసిన బైక్‌లను విక్రయించేందుకు వెళ్తూ.. అనుమానాస్పదంగా కనిపించడంతో నగర సీఐ నరహరి ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్సై-2 విష్ణుప్రకాశ్, సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు వివరించారు. నిందితుల నుంచి నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకొని.. కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

# తుది జట్టులో నో ఎంట్రీ.. సర్ఫరాజ్ ఖాన్ ఏం చెప్పాడంటే..

గడిచిన మూడేండ్లుగా రంజీలలో పరుగుల వరద పారిస్తూ భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు ముంబై యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్. 2022 నుంచి జాతీయ జట్టులోకి రావడానికి ప్రయత్నిస్తున్న సర్ఫరాజ్‌కు ఎట్టకేలకు రెండో టెస్టులో జట్టులోకి ఎంపికైనా ఫైనల్ లెవన్‌లో మాత్రం చోటు దక్కలేదు.
సర్ఫరాజ్ కంటే రజత్ పాటిదార్ వైపునకే భారత టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. అయితే ఈ మ్యాచ్‌లో ఆడే అవకాశం రాకున్నా తనకు మాత్రం జాతీయ జట్టులోకి వచ్చినందుకు సంతోషంగా ఉ ందంటున్నాడు సర్ఫరాజ్ ఖాన్. జాతీయ జట్టుకు ఎంపికైన నేపథ్యంలో బీసీసీఐ టీవీతో అతడు తన భావోద్వేగ ప్రయాణాన్ని అభిమానులతో పంచుకున్నాడు.
స్వదేశంలో ఇంగ్లండ్‌తో రెండు టెస్టులకు మొదలు సర్ఫరాజ్ ఎంపికకాకపోయినా రెండో టెస్టుకు ముందు కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలు గాయం కారణంగా దూరమవడంతో సెలక్టర్లు సర్ఫరాజ్‌ను ఎంపికచేశారు. అప్పటిదాకా ఇంగ్లండ్ లయన్స్‌తో మ్యాచ్‌లు ఆడుతున్న సర్ఫరాజ్ ఆగమేఘాల మీద వచ్చి రోహిత్ సేనతో కలిశాడు. జాతీయ



జట్టుకు ఎంపికైన నేపథ్యంలో సర్ఫరాజ్ మాట్లాడుతూ 'నేను రంజీ మ్యాచ్‌లు ఆడేందుకు నా బ్యాగులు సర్దుకుంటున్నా. సడెన్ గా నాకు ఫోన్ వచ్చింది. నేను నేషనల్ టీమ్‌కు సెలక్ట్ అయ్యాననేది దాని సారాంశం. మొదట్లో నేను అస్సలు నమ్మేలేదు. మా నాన్న యూపీలోని మా సొంతూళ్లో ఉన్నాడు. నేను జాతీయ జట్టుకు ఎంపికయ్యానని తెలిసిన వెంటనే నాన్నకు ఫోన్ చేసి చెప్పాను. మేమిద్దరం చాలా ఎమోషనల్ అయ్యాం..

# టెస్టు క్రికెట్ ఆడాలంటే ఎంతో ఓపికగా ఉండాలి: సర్ఫరాజ్

తొలి టెస్టులో రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ గాయపడటంతో.. వారి స్థానాల్లో సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్‌లకు బీసీసీఐ జట్టులో చోటిచ్చింది. అంతకంటే ముందు విరాట్ కోహ్లీ స్థానంలో మధ్యప్రదేశ్ ఆటగాడు రజత్ పాటిదార్ ఎంపికయ్యాడు. రెండో టెస్టులో మిడిలార్డర్‌లో చోటు కోసం పాటిదార్‌తో సర్ఫరాజ్ పోటీపడ్డాడు. అయితే నేడు ఆరంభం అయిన విశాఖ టెస్టు తుది జట్టులో పాటిదార్‌కు స్థానం దక్కడంతో.. సర్ఫరాజ్‌కు నిరాశే ఎదురైంది. దాంతో సర్ఫరాజ్ అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చుస్తున్నారు. ఈ సమయంలో బీసీసీఐకి సర్ఫరాజ్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ వైరల్ అయింది. సర్ఫరాజ్ ఖాన్ వీడియోలో మాట్లాడుతూ 'టెస్టు క్రికెట్ ఆడాలంటే ఎంతో ఓపిక అవసరం. కొన్నిసార్లు మనం తొందరపాటులో పనులు చేస్తూ ఉంటాం. నేను కూడా వీలైనంత త్వరగా టీమిండియాలో అడుగుపెట్టాలని ఎదురుచూసేవాడిని. ఒక్కోసారి తీవ్ర భావోద్వేగానికి కూడా లోనయ్యేవాడిని. అప్పుడు మా నాన్న సర్దిచెప్పేవారు. "ఎప్పుడూ హార్డ్‌వర్క్ చేస్తే.. కచ్చితంగా ఫలితం వస్తుంది. అప్పుడు నిన్ను ఎవరూ ఆపలేరు అని చెబుతుంటారు" అని తెలిపాడు.
'ఆత్మ విశ్వాసం, ఓపిక కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని



తెలుసుకున్నా. భారత జట్టులో చోటు దక్కడంతో మా నాన్న చాలా సంతోషంగా ఉన్నారు. కోట్లాది మంది జనాభా ఉన్న దేశంలో టీమిండియాలో భాగమయ్యే అవకాశం రావడం పట్ల నాకు గర్వంగా ఉంది. అవకాశం వస్తే తప్పకుండా నిరూపించుకుంటా' అని సర్ఫరాజ్ ఖాన్ చెప్పాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి టెస్టులో పరాజయం పాలైన భారత్.. విశాఖపట్నం టెస్ట్ గెలవాలని చూస్తోంది. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య శుక్రవారం రెండో టెస్టు మొదలైంది.

# రెప్పపాటులో రనౌట్ మిస్.. అందరూ ధోనీ కాలేరుగా

ఆస్ట్రేలియా వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్ సులవైన రనౌట్‌ను చేజేతులా మిస్ చేశాడు. మెల్‌బోర్న్ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో తన తొందరపాటుతో జట్టును ఆశ్చర్యానికి గురి చేశాడు.
47వ ఓవర్లో గుడకేశ్ మోతీ(3) డీప్ కవర్స్‌లో షాట్ ఆడాడు. బౌండరీ వెళ్తున్న బంతిని ఆపిన ఫీల్డర్ నేరుగా ఇంగ్లిస్ వైపు విసిరాడు. అప్పటికే రెండు పరుగులు పూర్తి చేసిన మోతీ మూడో పరుగు తీసేందుకు సగం క్రీజు దాటాడు.
అయితే.. ఆలోపే ఇంగ్లిస్ బంతి అందుకోవడం చూసి అతడు గబగబా క్రీజువైపు పరుగందుకున్నాడు. కానీ, ఇంగ్లిస్ వికెట్లను గురి తప్పడంతో మోతీ ఊపిరి పీల్చుకున్నాడు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసినవాళ్లంతా 'అందరూ మహేంద్ర సింగ్ ధోనీ కాలేరుగా' అంటూ ఇంగ్లిస్‌ను ఆడుకుంటున్నారు.
ఆస్ట్రేలియా కంచుకోట గబ్బా స్టేడియం లో చారిత్రాత్మక విజయం నమోదు చేసిన వెస్టిండీస్ తొలి వన్డే మాత్రం తడబడింది. మెల్‌బోర్న్



స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో 231 పరుగులకే ఆలౌటయ్యింది. కేసీ కార్టీ (86 : 108 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లు) రోస్టన్ ఛేజ్(59 : 67 బంతుల్లో 7 ఫోర్లు)లు హాఫ్ సెంచరీలు ఆదుకున్నారు. అరంగేట్రంలోనే ఆసీస్ యువ పేసర్ గ్జావియర్ బార్ట్‌లెట్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు.

# మెర్సిడెజ్‌కు ఫార్ములా వన్ దిగ్గజం గుడ్ బై.. ఆ కంపెనీ కోసమేనా..?

ఫార్ములా వన్ దిగ్గజం లెవిస్ హామిల్టన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్రముఖ మెర్సిడెజ్ కంపెనీకి షాకిస్తూ..
10 ఏండ్ల బంధానికి ముగింపు పలకనున్నాడు. నిరుడు ఏడాది పాటు తన మెర్సిడెజ్ కాంట్రాక్ట్‌ను పొడిగించిన ఈ స్టార్ రేసర్ కొత్త కంపెనీతో ఒప్పందానికి సిద్ధమవుతున్నాడు. రేసింగ్ కార్లకు పాపులర్ అయిన ఫెరారీ కంపెనీతో హామిల్టన్ అగ్రిమెంట్ కుదుర్చుకునే పనిలో ఉ న్నాడు. ఇప్పటికే ఇరువర్గాల మధ్య చర్చలు నడుస్తున్నాయి. అన్నీ కుదిరితే 2026 వరకు ఈ లెజెండరీ రేసర్ ఫెరారీతో కొనసాగనున్నాడు. హామిల్టన్ స్థానంలో స్పెయిన్ డ్రైవర్ కార్లోస్ సైన్జ్ మెర్సిడెజ్ తరఫున బరిలోకి దిగనున్నాడు.
హామిల్టన్ రేసులో దిగాడంటే ఎంతటి మొనగాడైనా రెండో స్థానానికి పరిమితమవ్వాల్సిందే. ఫార్ములా వన్‌లో తిరుగులేని హామిల్టన్ రికార్డు స్థాయిలో ఏడుసార్లు వరల్డ్ చాంపియన్‌గా చరిత్ర సృష్టించాడు. మరోవైపు ఫెరారీ కంపెనీకి రేసింగ్ ట్రాక్‌పై ఘనమైన రికార్డు ఉంది. 1996 నుంచి ప్రతి సీజన్‌లో ఆ జట్టు టైటిల్ కొల్లగొట్టింది. మైఖేల్ షుమేకర్, సెబాస్టియన్ వెటెల్‌లు పలు ట్రోఫీలు గెలిచారు.



వరల్డ్ చాంపియన్‌షిప్ ట్రోఫీతో హామిల్టన్

అయితే.. 2007 తర్వాత ఫెరారీ టీమ్ ఒక్క టైటిల్ కూడా నెగ్గలేకపోయింది. ఆ ఏడాది కిమి రైక్కొనెన్ టైటిల్ సాధించాడు. దాంతో ఫెరారా మేనేజ్‌మెంట్ స్టార్ రేసర్ అయిన హామిల్టన్‌తో అగ్రిమెంట్ చేసుకునేందుకు సిద్దమైంది. జువాన్ ఫాంగినో తర్వాత మూడు జట్ల తరఫున చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన రెండో రేసర్‌గా హామిల్టన్ రికార్డు సృష్టించాడు.

# స్వదేశంలో తొలి సెంచరీ.. దిగ్గజాల సరసన యశస్వీ

ఇంగ్లండ్‌తో విశాఖపట్నం వేదికగా నేటి నుంచి మొదలైన రెండో టెస్టులో భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సెంచరీతో కదం తొక్కాడు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ఆటగాళ్లు విఫలమైన చోట.. జైస్వాల్ శతకం బాదాడు. 151 బంతుల్లో సెంచరీ చేసిన జైస్వాల్‌కు స్వదేశంలో ఇదే మొదటి (టెస్టులలో) మూడంకెల స్కోరు. ఈ హండ్రెండ్ ద్వారా జైస్వాల్ దిగ్గజాల సరసన చేరాడు. 23 ఏండ్ల లోపే స్వదేశంతో పాటు విదేశాల్లో సెంచరీలు చేసిన దిగ్గజ బ్యాటర్ల సరసన చేరాడు. గతేడాది వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌లో ఎంట్రీ ఇచ్చి ఆడిన తొలి ఇన్నింగ్స్‌లోనే భారీ శతకం (171) బాదిన జైస్వాల్.. తాజాగా విశాఖపట్నంలోనూ సెంచరీ చేశాడు. తద్వారా 23 ఏండ్లకే స్వదేశంతో పాటు విదేశాల్లోనూ శతకాలు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజాలు రవిశాస్త్రి, సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లీలు జైస్వాల్ కంటే ముందున్నారు. యాధృశ్చికంగా ఈ నలుగురూ ముంబై రంజీ జట్టుకు చెందినవాళ్లే కావడం గమనార్హం.ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లో ముగిసిన తొలి టెస్టులోనే జైస్వాల్ సెంచరీకి చేరువగా వచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో ధనాధన్ ఇన్నింగ్స్ ఆడి 80 పరుగులు చేసిన జైస్వాల్.. జో రూట్ బౌలింగ్‌లో




అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతడు 15 పరుగులే చేశాడు. కానీ విశాఖ టెస్టులో మాత్రం సెంచరీ చేసే అవకాశాన్ని మిస్ చేసుకోలేదు. ఆది నుంచి ఆచితూచి ఆడిన జైస్వాల్.. 94 పరుగుల వద్ద ఉండగా సిక్సర్ బాది శతకాన్ని పూర్తిచేసుకోవడం విశేషం. విశాఖ టెస్టులో టీ విరామానికి మూడు వికెట్లు నష్టపోయి 225 పరుగులు చేసిన భారత్.. ఆ తర్వాత నిలకడగా ఆడుతోంది. 70 ఓవర్లు ముగిసేసరికి భారత్.. 3 వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసింది. యశస్వీ జైస్వాల్ (141 నాటౌట్), రజత్ పాటిదార్ (32 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు.

# ఒకేరోజు ఎనిమిది మంది క్రికెటర్ల ఎంట్రీ!

క్రికెట్ చరిత్రలో అత్యంత అరుదైన ఘటన చోటు చేసుకుంది. వివిధ ఫార్మాట్లలో ఇవాళ (2024, ఫిబ్రవరి 2న) ఏకంగా ఎనిమిది మంది ఆటగాళ్లు అంతర్జాతీయ అరంగేట్రం చేశారు.
ముందుగా విశాఖ వేదికగా జరుగుతున్న భారత్-ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్ విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌తో భారత ఆటగాడు రజత్ పాటిదార్, ఇంగ్లండ్ యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ టెస్ట్ క్రికెట్ అరంగేట్రం చేశారు.
వెస్టిండీస్‌తో ఇవాళ జరుగుతున్న వన్డే మ్యాచ్‌లో ఇద్దరు ఆస్ట్రేలియా ఆటగాళ్లు వన్డే అరంగేట్రం చేశారు. శ్రీలంకతో ఇవాళే మొదలైన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఏకంగా నలుగురు ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు టెస్ట్ అరంగేట్రం చేశారు. మొత్తంగా ఇవాళ ఎనిమిది మంది ఆటగాళ్లు వివిధ ఫార్మాట్లలో అంతర్జాతీయ అరంగేట్రం చేశారు. క్రికెట్ చరిత్రలో ఇంతమంది ఒకే రోజు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన దాఖలాలు దాదాపుగా లేవనే చెప్పాలి.
ఇవాళ అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఆటగాళ్ల వివరాలు..
రజత్ పాటిదార్ (భారత్)
షోయబ్ బషీర్ (ఇంగ్లండ్)
జేవియర్ బార్ట్‌లెట్ (ఆస్ట్రేలియా)
లాన్స్ మోరిస్ (ఆస్ట్రేలియా)
నూర్ అలీ జద్రాన్ (ఆఫ్ఘనిస్తాన్)
నవీద్ జద్రాన్ (ఆఫ్ఘనిస్తాన్)
జియా ఉర్ రెహ్మాన్ అక్బర్ (ఆఫ్ఘనిస్తాన్)
మొహమ్మద్ సలీం (ఆఫ్ఘనిస్తాన్)
ఇవాళ జరుగుతున్న మ్యాచ్‌ల విషయానికొస్తే.. ఇంగ్లండ్‌తో ఇవాళ మొదలైన రెండో టెస్ట్‌లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న భారత్ టీ విరామం సమయానికి 3 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (125 నాటౌట్) కెరీర్‌లో మూడో సెంచరీతో కదంతొక్కగా.. అతనికి జతగా అరంగేట్రం ఆటగాడు రజత్ పాటిదార్ (25) క్రీజ్‌లో



ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆండర్సన్, టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో అరంగేట్రం ఆటగాళ్లు రజత్ పాటిదార్, షోయబ్ బషీర్ పర్వాలేదనిపించారు.

ఆస్ట్రేలియా-వెస్టిండీస్ తొలి వన్డే విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయానికి చేరువలో ఉంది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 48.4 ఓవర్లలో 231 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 34 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 208 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. గ్రీన్ (68), స్టీవ్ స్మిత్ (65) క్రీజ్‌లో ఉన్నారు. ఆసీస్ గెలుపుకు మరో 24 పరుగులు మాత్రమే అవసరం ఉంది. అరంగేట్రం ఆటగాళ్లు జేవియర్ బార్ట్‌లెట్ (9-1-17-4) అద్భుత గణాంకాలతో విజృంభించగా.. లాన్స్ మోరిస్ (10-2-59-0) పర్వాలేదనిపించాడు.

ఆఫ్ఘనిస్తాన్-శ్రీలంక మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేస్తున్న ఆఫ్ఘనిస్తాన్ తొలి రోజు మూడో సెషన్ సమయానికి 6 వికెట్ల నష్టానికి 177 పరుగులు (53 ఓవర్లు) చేసింది. కైస్ అహ్మద్ (16), జియా ఉర్ రెహ్మాన్ (0) క్రీజ్‌లో ఉన్నారు. అరంగేట్రం? ఆటగాళ్లలో నూర జద్రాన్ (31) కాస్త పర్వాలేదనించాడు.

# పాక్ ఆటగాళ్లకు జట్టు కంటే కాంట్రాక్ట్‌లే ముఖ్యం.. బాంబ్ పేల్చిన మాజీ డైరెక్టర్

ప్రపంచంలోని క్రికెట్ జట్లలో పాకిస్థాన్ అనిశ్చితికి కేరాఫ్ అడ్రస్ అని తెలిసిందే. ఆ టీమ్ ఎప్పుడు ఎలా ఆడుతుందో ఎవరూ ఊహించలేరు. గతంలో మెగా టోర్నీల్లో సంచలన విజయాలతో వార్తల్లో నిలిచిన పాక్ ఈ మధ్య వరుస వైఫల్యాలతో డీలా పడింది. ఈ నేపథ్యంలో ఆ జట్టు మాజీ టీమ్ డైరెక్టర్ మికీ అర్థర్ సంచలన ఆరోపణలు చేశాడు. పాక్ ఆటగాళ్లకు జట్టు కంటే సొంత ప్రయోజనాలే ముఖ్యమని బాంబ్ పేల్చాడు. పాక్ జట్టులో సమిష్టితత్వం లేదని, క్రికెటర్లంతా కేవలం కాంట్రాక్ట్ కోసమే ఆడుతారని ఆర్థర్ వెల్లడించాడు.
'ఆటగాళ్లకు భద్రత ఉంటే పాకిస్థాన్ అద్భుతంగా ఆడుతుంది. ఒకవేళ అభద్రతా ఉందనుకోండి.. అప్పుడు అందరూ జట్టు కోసం కాకుండా తమ స్థానాన్ని కాపాడుకోవడానికే ఆడుతారు. ఎందుకంటే..? వాళ్ల దృష్టంతా తర్వాతి సిరీస్, కాంట్రాక్ట్ మీదనే ఉంటుంది. క్రికెటర్లు అలా ఆలోచించడం చాలా ప్రమాదకరం. ఇప్పుడు పాక్ క్రికెట్ ఆ పరిస్థితుల్లో ఉండడం నన్ను ఎంతో బాధించింది' అని ఈఎస్పీఎన్ క్రిక్‌ఇన్ఫోతో ఆర్థర్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు పాక్ జట్టులో ప్రతిభకు కొదువలేదని, ప్రపంచ స్థాయి ఆటగాళ్లు ఉన్నారని అన్నాడు.
దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ అయిన ఆర్థర్ 2017లో పాక్‌ను



చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిపాడు. అనంతరం టీ20, టెస్టు ర్యాంకింగ్స్‌లో పాక్ సత్తా చాటింది. దాదాపు ఆరేండ్ల విరామం తర్వాత ఆర్థర్ నిరుడు ఏప్రిల్‌లో పాక్ టీమ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి హయాంలో పాకిస్థాన్ ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్‌లో తీవ్రంగా నిరాశపరిచింది. దాంతో, ఆ దేశ క్రికెట్ బోర్డు విదేశీ కోచ్‌లను తప్పించాలని డిసైడ్ అయింది. దాంతో హెడ్‌కోచ్ గ్రాంట్ బ్రాండ్‌బర్న్ తర్వాత బ్యాటింగ్ కోచ్‌ఆండ్రూ పట్టిక్‌లు తమ పదవులకు రాజీనామా సమర్పించారు.

# సెంచరీల మోత మోగించిన టీమిండియా ఆటగాళ్లు

అండర్-19 వరల్డ్‌కప్‌లో టీమిండియా ఆటగాళ్ల జోరు కొనసాగుతుంది. ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకు అజేయ జట్టుగా కొనసాగుతున్న భారత్.. నేపాల్‌తో ఇవాళ (ఫిబ్రవరి 2) జరుగుతున్న సూపర్ సిక్స్ మ్యాచ్‌లోనూ చెలరేగింది.
టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. కెప్టెన్ ఉదయ్ సహారన్ (100), సచిన్ దాస్ (116) సెంచరీలతో కదంతొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 297 పరుగులు చేసింది.
భారత ఇన్నింగ్స్‌లో ఆదర్శ్ సింగ్ 21, అర్షిన్ కులకర్ణి 18, ప్రియాన్షు మోలియా 19 పరుగులు చేసి ఔట్ కాగా.. ఈ టోర్నీలో రెండు సెంచరీలు, ఓ హాఫ్ సెంచరీ చేసి లీడింగ్ రన్ స్కోరర్‌గా కొనసాగుతున్న చిచ్చరపిడుగు ముషీర్ ఖాన్ 9 పరుగులతో అజేయంగా నిలిచాడు. నేపాల్ బౌలర్లలో గుల్షన్ షా 3 వికెట్లు పడగొట్టగా.. ఆకాశ్ చాంద్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గెలిస్తే యువ భారత్ దర్జాగా సెమీస్‌కు చేరుకుంటుంది.
ఇవాళే జరుగుతున్న మరో రెండు సూపర్ సిక్స్ మ్యాచ్‌ల్లో సౌతాఫ్రికా-శ్రీలంక, ఆస్ట్రేలియా-వెస్టిండీస్ జట్లు తలపడుతున్నాయి. శ్రీలంకతో జరుగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత




ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ప్రిటోరియస్ (71), రీలే నార్టన్ (41 నాటౌట్) రాణించారు. లంక బౌలర్లలో విశ్వ లహిరు, తరుపతి, వడుగే తలో రెండు వికెట్లు పడగొట్టారు.
విండీస్‌తో జరుగుతున్న మరో సూపర్ సిక్స్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. సామ్ కొన్‌స్టాస్ (108) సెంచరీతో కదంతొక్కాడు. విండీస్ బౌలర్లలో ఎడ్వర్డ్స్ 3, థోర్న్ 2 వికెట్లు పడగొట్టారు.

# చరిత్ర సృష్టించిన సౌతాఫ్రికా కుర్ర బౌలర్

అండర్-19 వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా యువ పేసర్ క్వేనా మపాకా సంచలన ప్రదర్శనలతో దూసుకుపోతున్నాడు. శ్రీలంకతో ఇవాళ (ఫిబ్రవరి 2) జరిగిన మ్యాచ్‌లో ఈ కుర్ర బౌలర్ మరో ఐదు వికెట్ల ప్రదర్శనతో (8.2-1-21-6) విజృంభించాడు.
మపాకాకు ప్రస్తుత వరల్డ్‌కప్‌లో ఇది మూడో ఐదు వికెట్ల ప్రదర్శన. అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో ఇప్పటివరకు ఏ బౌలర్ సింగిల్ ఎడిషన్‌లో మూడు ఐదు వికెట్ల ప్రదర్శనలు నమోదు చేయలేదు.
ప్రస్తుత ఎడిషన్‌లో మపాకా ఈ మ్యాచ్‌కు ముందు జింబాబ్వే (10-1-34-5), వెస్టిండీస్‌లపై (9.1-1-38-5) ఐదు వికెట్ల ?ప్రదర్శనలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన మపాకా 18 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. 17 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన మపాకా బుల్లెట్ వేగంతో నిప్పులు చెరిగే బంతులు సంధిస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను నిశ్రేష్ఠులను చేస్తున్నాడు. మపాకా సంధించే బంతుల?కు బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. మపాకా ప్రదర్శనల కారణంగా ఈ టోర్నీలో దక్షిణాఫ్రికా సెమీస్ రేసులో ముందుంది. ఈ కుర్ర బౌలర్ ఇటీవలే టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రాకు కూడా సవాలు విసిరాడు. బుమ్రా కంటే వేగంగా యార్కర్లు సంధిస్తానని ఛాలెంజ్ చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**